## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ


بِسْمِ اللّٰہِ الرَّحْمٰنِ الرَّحِیْمِ نَحْمَدُہٗ وَنُصَلِّیْ عَلٰی رَسُوْلِہِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَکُمُ اللّٰہُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 4

సంచిక 47

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**21 నవంబర్ 2019, 23 రబీఉల్ అవ్వల్ 1441, హి.ఖ, 21 నబువ్వత్ 1398, హి.శ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

سَنُلْقِیْ فِیْ قُلُوْبِ الَّذِیْنَ کَفَرُوا الرُّعْبَ بِمَآ اَشْرَکُوْا بِاللّٰہِ مَا لَمْ یُنَزِّلْ بِہٖ سُلْطٰنًا ۚ وَمَاْوٰىھُمُ النَّارُ ۭ وَبِئْسَ مَثْوَی الظّٰلِمِیْنَ ○ (آل عمران:152)

" ఏ విధమైె నిరూపణ లూనిదే అల్లాహ్‌తో భాగస్వాములను చేర్చిన అవిశ్వాసుల గుండేలలో మేము భయోత్పాతములను కలిగింతుము. వారి నివానము నరకము. దుష్కృతుల నివానము ఎంత దుష్టమో!" (ఆలే ఇమ్రాన్: 152)

**నా చిహ్నాలు వెలువడని ఏ జాతి, ఏ వర్గము కూడ లేదు. నా చిహ్నాలకు నిదర్శకులుగా లేని వారు కూడ ఎవరు లేరు. ఒకవేళ నా చిహ్నాలకు సాక్షులుగా 10 కోట్ల మంది ఉన్నారని తెలిపినా కూడ ఆశ్చర్యపోవలసిన పని లేదు. కాని వ్యతిరేకుల స్థితిని చూస్తుంటే విచారం కల్గుతుంది. వారు ఎలాంటి ప్రయోజనంను పొందలేదు.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

128వ నిదర్శనము: 11 ఫిబ్రవరి 1906న బెంగాళీలను గూర్చి ఒక భవిష్యవాణి చేయడం జరిగింది. ఆ భవిష్యవాణి పదాలు ఈ విధముగా గలవు. " గతంలో బంగ్లా గూర్చి జారి చేసిన ఆదేశం, ప్రస్థుతం వారి హృదయాలు ఆనందమయమవును." దీని వాస్తవమేమనగా అందరికి తెలిసిన విషయమేమనగా, ప్రభుత్వం బెంగాలును విడదీస్తున్నట్లుగా ఆదేశాలు జారి చేసింది. ఈ ఆదేశం బెంగాళీల మనోభావాలను పూర్తిగా దెబ్బతీశాయి. ఎంతగా దెబ్బతీశాయనగా, వారి ఇళ్ళలో శోకము మిగిలింది. వారు బెంగాలును విడదీయకూడదని చాలా వరకు ప్రయత్నించారు. అయినా కూడ ఈ విషయంలో వారు సఫలీకృతులు కాలేకపోయారు. వారి అల్లరులు, అలజడులు ఆంగ్లేయ ప్రభుత్వంనకు రుచించలేదు. అందువలన వారి చర్యలకు ఫలితముగా వారిపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ఎలాంటి కఠిన చర్యలు తీసుకున్నారో వాటిని ఇక్కడ ప్రస్థావించవలసిన అవసరం లేదు. ప్రత్యేకించి బెంగాళీలు ఫిలర్ లెఫ్టినెంట్‌ను తమ యమదూతగా భావించేవారు. అనుకోకుండా ఆ రోజులలో బెంగాళీలు వారి ఉన్నతాధికారుల చేతులలో అనేక కష్టాలను అనుభవించిరి. సర్ ఫిలర్ గారు నిర్వాహన రీత్యా చాలా సమస్యలను ఎదుర్కొనసాగిరి. ఆ సమయంలో నాపై పై సువార్త వాణి అవతరించినది. అనగా గతంలో బంగ్లా గూర్చి జారి చేసిన ఆదేశం, ప్రస్థుతం వారి హృదయాలు ఆనంద మయమవును. కావున నేను ఈ భవిష్యవాణిని ఆ రోజులలోనే ప్రచురించాను. ఈ భవిష్యవాణి ఏ విధముగా పూర్తి గావించబడినదనగా, ఏ బెంగాల్ లెఫ్టినెంట్ గవర్నర్ సర్ ఫిలర్ ద్వారా వారు కష్టాలను ఎదుర్కొన్నారో, వారి ఆర్తనాధాలు దేవుని వద్దకు చేరుకున్నవో, అతి కష్టంపై వారి కాలంలో జీవినం సాగించిరో ఆ గవర్నరు ఒక్కసారిగా రాజినామ చేయడం జరిగింది. ఏ కారణం చేత అతడు రాజినామ చేసినాడో ఆ కాగితంను ప్రభుత్వం విడుదల చేయలేదు. ఏది ఏమైనప్పటికి ఫిలర్ గారు రాజినామ చేసినందున బెంగాళీలు ఎంతో హర్షమును వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అక్కడి బెంగాళి పత్రికలు ఎంతో పెద్ద పెద్ద అక్షరాలతో ప్రచురించాయి. మొత్తానికి బెంగాళీలు సర్ ఫిలర్ రాజినామతో చాలా సంతోషించారు. వారి సభలు, వారి యాత్రలు, వారి నినాదాలు కూడ ఇందుకు సాక్ష్యం. అంతేగాకుండా ఫిలర్ రాజినామ చేయడంను ప్రభుత్వం తమ పై ఉపకారం చేసిందని కూడ భావించుకోసాగిరి. మొత్తానికి ఏ కారణం చేత ఫిలర్ రాజినామ వ్యవహారాన్ని ప్రభుత్వం గోప్యముగా ఉంచినచో ఆ కారణం బెంగాళీల ఆనందంలో కనిపించసాగింది. ఇంతకు మించి ఈ భవిష్యవాణి పూర్తి అయింది అని తెలుపడానికి ఇంకా ఎలాంటి నిదర్శనాలు కావాలి. వాస్తవానికి బెంగాళీలు తమ ఆనందమును స్వయముగా అంగీకరించారు. పైగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. నా ఈ భవిష్యవాణి కేవలం మన సంచిక అయినా రివ్యూ యూ ఆఫ్ రిలిజియన్‌లోనే ప్రచురించబడలేదు. పంజాబ్‌లోని అనేక పత్రికలలో ఈ భవిష్యవాణి ప్రచురించబడింది. అంతేగాకా బెంగాలు కు చెందిన కొన్ని ప్రముఖ పత్రికలు కూడ ఈ భవిష్యవాణిని ఎంతో గొప్పగా ప్రచురించాయి.

నా ఈ భవిష్యవాణి పూర్తి గావించబడినది అని నిరూపించుటకు మరోక ఆధారమేమనగా, కలకత్తా నుండి వెలువడే ప్రముఖ పత్రిక అయినా అమృత్ బాజార్ పత్తర్ అనే ఆంగ్ల పత్రికలో ఈ విధముగా ప్రచురించబడింది. ఆ వాఖ్యమును లాహోర్ నుండి వెలువడే సివిల్ అండ్ మిల్టరి గెజిట్ అనే పత్రిక 22 ఆగష్టు 1906వ సం॥లో ఈ విధముగా ప్రచురించది. " విశ్వసనీయమైన సమాచారమేమనగా, వారి అనగా ఫిలర్ గారి నాయకత్వం వహించు వారు ప్రత్యేకించి మనోభావాలను హర్షింపజేయు ప్రణాళికను ఎంచుకొనును. ఇది మా లక్ష్యమునకు అనుగణముగానే ఉన్నది అని తెలుపుటలో ఎలాంటి సంశయ పడవలసిన అవసరం లేదు."

పైన తెల్పిన పత్రికలో ప్రచురించిన ఈ వాఖ్యము కూడ బహిర్గతం చేయునదేమనగా, తప్పకుండా లెఫ్టినెంట్ గవర్నర్ గారు బెంగాళీలకు ఆనందమును కల్గించునని వారు ఈ విషయంలో తమ సంతృప్తిని వ్యక్త పర్చారు. కావున ఈ పత్రిక కూడ నా భవిష్యవాణి పూర్తి గావించబడినదని సాక్ష్య మిచ్చుచున్నది.

మరల మేము మా భవిష్యవాణి పూర్తి గావించబడినదని తెలుపుటకు మరోక సాక్ష్యమును మీ ముందు ప్రవేశపెట్టెదము. అదేమనగా ఆంగ్లేయ అధికారులు సుమారు 50 సంవత్సరాల పాటు అధికారులుగా పరిపాలిస్తూ సివిల్ అండ్ మిల్టరి గెజిట్ లాహోర్ పత్రికలో దివి 24 ఆగష్టు 1906లోఈ విధముగా ప్రచురించిరి. సర్ ఫిలర్ రాజినామ చేయడం నిశ్చయముగా బెంగాళి వారి అభిప్రాయమనకు అనుకూలముగా ఉన్నది.

### 126వ జల్సా సాలాన ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 126వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

(గత సంచిక తరువాత) (కొంతమంది పండితుల అభిమతాలకు అధిక ప్రాముఖ్యత నిచ్చెదరు. అంతేగాక ఎవరైనా పండితుడు ఏదేని విషయంలో నిర్ణయము తీసుకున్నచో అదే తుది నిర్ణయమని మరియు దానిని మార్చలేమని భావించుదురు) మరియు రెండవ వైపు ప్రజలు మార్పులు, చేర్పులు చేస్తుంటారు. మరియు అంధకారమును విస్తరింప జేయుదురు. (సేకరణ: మహ్మూద్ ప్రసంగములు, సంపుటి 33, పేజి.309-310)

1974 ఫైసలాబాద్‌లో ఒకసారి గొడవలు జరుగుతుండగా ఒక మౌల్విసాహెబ్ ఉపన్యాసం ఇస్తున్నట్లు నాకు జ్ఞాపకము.మౌల్విగారు తన ఉపన్యసంలో "ఖుల్ హువ అల్లాహ్ అహద్" ఖురాన్ కరీమ్‌లో వ్రాసి ఉంది. కాని దాని అర్థమును" ఖుల్ హువ అల్లాహ్ అహద్"ను వివరించుచు అహ్మదీ కాఫిర్ (అవిశ్వాసి) అని వివరణ తెలుపుచున్నాడు. ఇలా అతడు దానిని నిరూపించడానికి ప్రయత్నించాడు. మొత్తమునకు హజ్రత్ ముస్లెహ్ మఊద్ (రజి) మరల ఇలా తెలిపిరి, ఇటువంటి వ్యక్తులు ఇరు వర్గీయులను తల క్రిందులు చేస్తుంటారు. ఒక పద్ధతి మరియు నియమం అనేది వారికి ఉండదు. వాస్తవానికి నిజమైన పద్ధతి మాధ్యమికం. మానవుడు మార్పు స్వీకరించుటకు సిద్ధముగా ఉండవలెను.

కాని మార్పు సృష్టించటం దేవుని చేతిలో గలదు. మరియు అతడు కోరుకున్నప్పుడు మార్పు సృష్టించును. మరియు అతడు మార్పు సృష్టించాలను కున్నచో ప్రపంచము అతడిని మార్పునుండి ఆపలేదు.

కొందరి ఆలోచనలు తప్పుగా ఉండుననే విషయమును గుర్చి హజ్రత్ ముస్లెహ్ మఊద్ (రజి) ఇట్లనిరి హజ్రత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ గారి కాలంలో ఒక వ్యక్తి ఖాదియాన్ వచ్చి ఇట్లనెను, అల్లాహ్ తాలా మిర్జా గారిని ఇబ్రాహీమ్, నూహ్, మూసా, ఈసా, ముహమ్మద్ (స.అ.స) అనే నామముతో పిలిచినచో, నన్ను కూడ నీవే ముహమ్మద్‌వి అని అల్లాహ్ తాలా పదే పదే పిలుచుచున్నాడని ఆ వ్యక్తి తెలుపెను. దాంతో ప్రజలు అతనికి నచ్చచెప్పడం మొదలు పెట్టిరి. అల్లాహ్‌తాలా స్వయముగా రోజూ నన్ను, నీవు ముహమ్మద్ అని పిలుచు చున్నప్పుడు మీ నిదర్శనములు నాపై ఎలాంటి ప్రభావము చూపలేవు అని అనసాగెను. ప్రజలు నచ్చజెప్పి విసుగుచెందినప్పుడు అతన్ని హజ్రత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ ఎదుట ప్రవేశపెట్టడమే మేలని భావించిరి. అప్పుడు వారు మొదటి ఖలీఫా గారితో మీరు ఎలాగైన హజ్రత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ గారికి ఈ విషయం తెలిపి సమయం తీసుకొనుము అని వేడుకొనిరి. ప్రథమ ఖలీఫాగారు, హజ్రత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ గారితో వేడుకొనగా తమరు ఆ వ్యక్తిని పిలువుమని సెలవిచ్చిరి. ఆ విధముగా ఆ వ్యక్తిని హుజూర్ ఎదుట ప్రవేశపెట్టగా, అతడు అల్లాహుతాలా ఎల్లప్పుడు నీవు ముహమ్మద్ వని నన్ను పిలుచు చున్నాడనెను. అందుకు హుజూర్ గారు దేవుడు నన్ను ఎల్లప్పుడు నేను ఇబ్రాహీమ్ అని, నేను మూసా అని, నేను ఈసా అని పిలవడం లేదు. కానీ అతడు ఈసా అని పిలిచినప్పుడు, ఈసా లక్షణములు నాకిచ్చును. నన్ను మూసా అని పిలిచినప్పుడు, మూసా సంకేతములు నాకిచ్చును. అల్లాహ్ నిన్ను ముహమ్మద్ అని పిలిచినచో పవిత్ర ఖురాన్ జ్ఞానములు, రహస్యములు, విద్యలు, నీకు ఇచ్చుచున్నాడా లేదా? అని అతనిని ప్రశ్నించెను. ఏమి ఇవ్వడం లేదని అతడనెను. సత్యుడి, అసత్యుడి మధ్య ఇదే తేడా అని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఆ వ్యక్తికి తెలిపెను. ఒక వ్యక్తిని ఎవరైనా ఆతిథ్యానికి ఆహ్వానించినచో భుజించుటకు అతనికి ఆహారము నందించును. కానీ పరిహాస్యమాడదలచినచో పిలిచి ఖాళీ పాత్రలు ముందర పెట్టి ఇది బిర్యానీ, ఇది తీపి వంటకాలు అని అనును. అల్లాహుతాలా పరిహాస్యమాడదు. షైతాన్ పరిహాస్య మాడును. ఒకవేళ నిన్ను ముహమ్మద్ అని, ఖురాన్ కరీమ్ యొక్క జ్ఞానము, రహస్యములు, సత్యములు ఇవ్వకున్నచో, అలా పిలిచేవారు షైతాన్‌తప్ప దేవుడు కాదు అని గ్రహించాలి. ఒకవేళ దేవుడు ఏదైనా అనినచో దాని ప్రకారం ఆ వస్తువు కూడా మానవుడి ముందు ఉంచుతాడు. ఒకవేళ నీముందు ఏ వస్తువు ఉంచనిచో, నిన్ను ముహమ్మద్ అని పిలిచేవారు దేవుడు కాదు, షైతాన్ అని గ్రహించవలెను. మరియు మార్పు కేవలం దేవుడు సృష్టించును అనేది సత్యము. (సేకరణ: మహ్మూద్ ప్రసంగములు, సంపుటి 33, పేజి.310-311)

కొనిసార్లు స్వప్నముల వలన అవగాహన లోపము కలిగి పెద్ద పెద్ద ప్రకటనలు చేయువారు, షైతాన్ ప్రభావముకు గురి అగుదురు. అల్లాహ్‌తాలా ఎవరికైనా, ఏదైనా ఇచ్చునప్పుడు దాని మెరుపు కూడా చూపించును. తన సహాయమును అందించును. సంకేతములు బహిర్గతపరుచును. అల్లాహ్‌తాలా ఆచరణాత్మక చర్య అతని వెంట పనిచేయును. ఈ వాస్తవాలను మనము హజ్రత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ గారిలో చూశాము. ద్వితీయ ఉత్తరాధికారి గురించి గల వారి భవిష్యవాణి ముస్లెహ్ మఊద్ (రజి)గా పూర్తి అయినట్లు మనం చూచితిమి. అల్లాహ్‌తాలా ప్రతి అహ్మదీయుడి విశ్వాసములో అభివృద్ధిని ప్రసాదించుగాక మరియు అతడు ఈ విషయములను అర్థము చేసుకొనుగాక!. (ఆమీన్)

నమాజ్ తరువాత నేను శ్రీమతి సాహెబ్జాదీ అమతుల్ బారి గారి జనాజ నమాజ్‌ను చదివించెదను. 31 ఆగస్టు మరియు 1 సెప్టెంబర్ మధ్య రాత్రి 87 సంవత్సరముల వయస్సులో వీరు మరణించిరి. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజిఊన్. శ్రీమతి అమతుల్‌బారి బేగం గారు హజ్రత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ మనుమరాలు మరియు హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారి కూతురు మరియు హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీఖాన్ గారి మనుమరాలు, మరియు సయ్యదహ్ అమ్తుల్ హఫీజ్ మరియు అబ్దుల్లాహ్ ఖాన్ గార్ల కోడలు- వారి భర్త అబ్బాస్ అహ్మద్ ఖాన్ గారు. మరియు వారు నాకు అత్తమ్మ అగుదురు. 17 అక్టోబర్ 1928న ఖాదియాన్‌లో వారు జన్మించారు. 29 డిసెంబర్ 1944న మియా అబ్బాస్ అహ్మద్ ఖాన్ గారితో వివాహం జరిగినప్పుడు హజ్రత్ రెండవ ఖలీఫా గారు జుమా రోజున ప్రసంగం కన్న ముందు కొన్ని నికాహ్‌ల ప్రకటన చేసినారు. అప్పుడు వారు ఈ విధముగా ప్రసంగించిరి. నేను కొన్ని నికాహ్‌ల ప్రకటన చేయాలనుకుంటున్నాను. అదేవిధముగా నేను కొన్నిరోజుల వరకు, నా బంధువుల లేదా నాకు వారితో బంధుత్వ సంబంధము గల వారి నికాహ్‌లను చదువించెదనని మీకు ముందుగానే చెప్పాను. (11వ పేజిలో)

**ఖాదియాన్ వార్షిక బహిరంగ సభను గూర్చిన ముఖ్య ప్రకటణ:-**

డిసంబర్‌లో నిర్వహించబడుచున్న వార్షిక బహిరంగ సభ ఖాదియాన్‌ను గూర్చి బదర్ వార పత్రికలో 125వ వార్షిక బహిరంగ సభ అని ప్రకటిస్తూ రావడం జరిగింది. ఈ చారిత్రాత్మకమైన సభతో పాటు సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించుటకు అనుమతినిచ్చిరి. ఈ కార్యక్రమాలను గూర్చి ముందుగానే సంబంధిత జమాఅత్‌లకు సర్కులర్ ద్వారా సమాచారంను కూడ అందించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో భాగముగానే " తారీఖే అహ్మదియ్యత్ ఖాదియాన్" శాఖ వారు కొన్ని పరిశోధనలు, పరిశీలనలు జరిపిన పిదప సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి సన్నిదిలో 2019లో నిర్వహించబడే వార్షిక బహిరంగ సభ 125వ సభ కాదు, 126వ సభ అవుతుందని విన్నవించుకోగా,

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇందుకు అనుమతినవ్వడం జరిగింది. పైగా నిర్దేశించబడిన కార్యక్రమాలను కూడ కొనసాగించ వచ్చునని అనుమతినిచ్చిరి. కావున పాఠకులు ఈ విషయాన్ని గ్రహించగలరు. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

# జుమా ప్రసంగము

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల ప్రస్తావన కొనసాగుచున్నందున నేడు కూడ అదే ప్రస్తావనను కొనసాగించెదను. గత కొన్ని రోజులుగా పర్యటణలో ఉన్నందున, జల్సాసాలానాలను నిర్వహిస్తున్నందున ఈ పరంపర మధ్యలో నిలిచిపోయింది. అనుచరులపై నేను చివరిగా సెప్టెంబర్ 20వ తేదినాటి జుమాలో ప్రస్తావించడం జరిగింది. ఆ నాటి జుమా ప్రసంగములో హజ్రత్ ఖుబైబ్ బిన్ అది ప్రస్తావన జరిగినది.

ఒక విధముగా చూసినచో మొదటి కథనమే సరైనట్లుగా అనిపిస్తుంది. ఎందుకనగా వారి(రజి)ని వెంబడిస్తున్నప్పుడు వారు (రజి)ఆ కర్ర వంతెనను నీటిలోకి త్రోసివేయగా అది నీటి ప్రవాహానికి కొట్టుకొని పోయి ఉండవచ్చును. నది నీటి ప్రవాహం చాలా వేగంగా ఉంటుంది. వివిధ కథనాలు గలవు. మొత్తానికి వారి మృతదేహాన్ని నేల మింగినట్లు ప్రచారం కాసాగింది.

ఒక రోజు నేను వారిని ఓ ఖుబైబ్ ! నీకేమైనా అవసరమున్నదా? అని అడిగితిని. కాని వారు అందుకు ఎలాంటి ఇతర కోరకలు కోరుకోకుండా నాకు కొంచం చల్లటి మంచినీరు కావాలని, విగ్రహాల ముందు కోసిన జంతువుల మాంసంను నాకు ఇవ్వకూడదని, అనగా మీరు దేవతల పేర్ల మీద బలిచ్చిన మాంసంను అహారముగా నాకు ఇవ్వకుము అని, మూడవ విషయమేమనగా వీరు నన్ను హతమార్చాలని నిర్ణయించుకున్న రోజును గూర్చి నాకు తెలుపుము అని కోరిరి. మరల వీరిట్లు తెల్పిరి. నిషేదిత మాసాలు పూర్తికాగానే వారు హజ్రత్ ఖుబైబ్ (రజి)ను హతమార్చుటకు తేదిని నిర్ణయించుకొనిరి.

మూర్ఖత్వ కాలములో హజ్రత్ అబ్దుల్లాహ్ హుబ్బాబ్ అనే పేరుతో పిలువబడేవారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పేరును మార్చి అబ్దుల్లాహ్ అని నామకరణం చేసిరి. హుబ్బాబ్ అనగా షైతాన్ అని అర్థం. అబ్దుల్లాహ్ బిన్ ఉబైయి దాది పేరు సులూల్. ఈమే ఖజ్అ తెగకు చెందినవారు. ఉబై తన తల్లి వలన ప్రసిద్ధులు. అందుకే అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ అని పిలువబడేవారు. అబ్దుల్లాహ్ బిన్ ఉబైయి బిన్ సులూల్ అబూ ఆమిర్ రాహిబ్ గారి పిన్నమ్మ కుమారుడు.

సహి బుఖారిలో హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) తండ్రి అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్‌ను గూర్చి ఒక కథనము గలదు. వీరికి ఈ కథనాలతో సంబంధము లేకున్నను నేను వీటిని చారిత్రాత్మక ఘటాలు తెలియపర్చుటకై తెలియజేయుచున్నాను.

మొత్తానికి గౌ॥ రషీదొద్దీన్ గారికి ఖిలాఫత్ పట్ల చాలా గౌరవం అభిమానం ఉండేది. క్రమం తప్పకుండా నాకు ఉత్తరాలు వ్రాసేవారు. చివరి అనారోగ్య స్థితిలో కూడ నా వద్దకు వచ్చారు. నేను పర్యటణకు వెళ్ళుటకు ముందే నన్ను కలుసుకొనుటకు నా వద్దకు వచ్చిరి. వారికి క్యాన్సర్ ఉన్నదని తేలింది. చాలా బాధకరమైన వైద్యం చేయడం జరిగింది. చాలా భయంకరమైన జబ్బు అయినప్పటికి ఎంతో సహనంతో, ఓర్పుతో అనుభవించారు.

సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 18 అక్టోబర్ 2019 ( 18 ఇఖాహ్ 1398 హి.ష) తేదీన జల్సా సాలాన జమాఅత్ అహ్మదియ్య ఫ్రాన్స్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బద్రి అనుచరుల ప్రస్తావన కొనసాగుచున్నందున నేడు కూడ అదే ప్రస్తావనను కొనసాగించెదను. గత కొన్ని రోజులుగా పర్యటణలో ఉన్నందున, జల్సాసాలానాలను నిర్వహిస్తున్నందున ఈ పరంపర మధ్యలో నిలిచిపోయింది. అనుచరులపై నేను చివరిగా సెప్టెంబర్ 20వ తేదినాటి జుమాలో ప్రస్తావించడం జరిగింది. ఆ నాటి జుమా ప్రసంగములో హజ్రత్ ఖుబైబ్ బిన్ అది ప్రస్తావన జరిగినది. ఆ నాడు కొంత ప్రస్తావనే జరిగింది, మరి కొంత ప్రస్తావన మిగిలి యుండెను. అమరత్వము సందర్భమున ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు నా సలాం అందించుమని వారు అల్లాహ్ తఆలా నుద్దేశించి వేడుకొనిరి. కనుక అల్లాహ్ తఆలా ఆ సలాంను ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు అందించెను. మొత్తానికి వీరు ఉన్నత స్థాయికి చెందిన వారు. అల్లాహ్ తాలా ప్రీతిని పొందినవారు. అల్లాహ్ తాలా కూడ వారికి తన సహాయ సహకారములను అందించినట్లు తెలుస్తుంది. అందుకే వారు అల్లాహ్ తాలాతో ఓ అల్లాహ్ ! ఇక్కడ సలాంను చేర్చుటకు ఎలాంటి మాధ్యమం లేదు, కావున నీవే మా వైపు నుండి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాంలు అందించమని కోరగా అల్లాహ్ తాలాయే ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు వారి సలాంలను అందజేసెను. ఆ సమయంలో హుజూర్ (స) ఒక సమావేశములో కూర్చొని వుండగా ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వఅలైకుముస్సలాం అని కూడ అనిరి. వారు అమరులైనారని అనుచరులకు తెలిపిరి కూడ. (ఫతహుల్ బారి, సహి బుఖారి లిల్ ఇమామ్ ఇబ్నే అజర్ ఉస్కలాని సంపుటి 7, పుట 488, కితాబుల్ మఘాజి, హదీస్ 4086)

హజ్రత్ ఖుబైబ్ బిన్ అద్ది (రజి) మరియు వారి మిత్రులు అమరులైన తరువాత హజ్రత్ అమ్రూ బిన్ ఉమయ్యను మక్కాకు వెళ్ళి వారి చేసిన దారుణానికి, వారి దౌర్జన్యానికి శిక్షగా అబుసుఫ్యాన్‌ను హతమార్చమని ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ జబ్బార్ బిన్ సఖర్ అన్సారి(రజి)ను కూడ వారితో పంపిరి. వీరిరువురు మక్కా నుండి 8 మైళ్ళ దూరంలో ఉన్నటువంటి అబుసుఫ్యాన్ లోయగా పేరు గాంచిన అజజ్ లోయలో తమ గుర్రాలను బంధించి రాత్రివేళలో మక్కాలోకి ప్రవేశించిరి. హజ్రత్ జబ్బార్ (రజి) హజ్రత్ అమ్రూ (రజి)తో మనం కాబా ప్రదక్షణలు చేసి, 2 రకాతుల నమాజ్ సల్పినచో ఎంత బాగుండునో అని విన్నవించెను. అనగా కాబాలో రెండు రకాతుల నమాజ్ సల్పినచో బాగుండును కదా! అని ఆలోచించు కోసాగిరి. అందుకు హజ్రత్ అమ్రూ (రజి) ఖురైష్‌లు రాత్రివేళ భోజనం చేసిన తరువాత తమ తమ ఇళ్ళముందు ఉన్నటువంటి వరాండాలో కూర్చొంటారు. కావున అలా చేసినచో బహుశా మనం పట్టుబడవచ్చును అని వ్యక్తపర్చిరి. అందుకు జబ్బార్ (రజి) ఇన్షా అల్లాహ్ అలా ఏమి జరుగదు అని సెలవిచ్చిరి. అప్పుడు మరల హజ్రత్ అమ్రూ(రజి) ఇట్లు తెల్పిరి. అలా మేము కాబా ప్రదక్షణలు చేసి, రెండు రకాతుల నమాజ్ సల్పినాము. ఆ తరువాత మేము అబుసుఫ్యాన్‌ను శిక్షించుటకు బయలుదేరాము. దేవుని ప్రమాణం! మేము మక్కా వీధులలో కాలి నడుకన వెళ్ళుచుండగా మక్కా వాసి ఒకరు మమ్ము చూసి గుర్తుపట్టి నీవు అమ్రూ బిన్ ఉమయ్యవే కదా!

నీవు ఏదో తప్పక చెడు ఉద్దేశంతోనే మక్కాలోకి ప్రవేశించావు అని అనసాగెను. అందుకు నేను నా మిత్రునితో పదా ఇక్కడి నుండి త్వరగా వెళ్ళిపోవాలి అని సూచించితిని. కావున మేము వెంటనే అక్కడి నుంచి చాలా వేగంగా బయలుదేరి ఒక గుట్ట చాటున దాకున్నాము. మక్కావారు కూడ మమ్ము పట్టుకొనుటకు అన్వేషించిరి. కాని మేము గుట్టపైకి చేరుకొన్నందున వారికి కనిపించలేదు. ఫలితముగా వారు నిరాశతో వెనుదిరిగి పోయిరి. ఆ తరువాత మేము క్రింది దిగి గుహలో దాక్కున్నాము. ఆ గుహలో మాకు వెనుక ముందు రాళ్ళను అమర్చి అక్కడే మేము రాత్రి నిద్రపోయాము. ఉదయం వేళ ఒక ఖురైష్ వ్యక్తి తన గుర్రాన్ని తీసుకొని మా సమీపం నుండి వెళ్ళుచుండెను. వెంటనే మేము మరల ఆ గుహలోకి వెళ్ళి దాక్కున్నాము. మరల నేను నా మిత్రునితో ఇలా అన్నాను. ఒక వేళ ఆ వ్యక్తి మనలను చూసినచో అతడు అరిచి ఇతర ఖురైష్‌లను పిలుచును. కావున మనం అతడిని హతమార్చడమే ఉత్తమము. హజ్రత్ అమ్రూ (రజి) మరల ఇట్లు తెల్పిరి. నా వద్ద ఒక చూర కత్తి గలదు. దానిని నేను అబుసుఫ్యాన్ కొరకు సిద్ధము చేసుకొంటిని. నేను ఆ చూరకత్తిని ఆ వ్యక్తి గుండలపైకి విసరగా ఆ వ్యక్తి బిగ్గరగా అరిచెను. అతని అరుపులు మక్కా వారందరు విన్నారు. వెంటనే మరల నేను ఆ గుహలోకి చేరుకొని దాక్కున్నాను. ప్రజలు అతని వద్దకు చేరుకునే సరికి అతడు తుది శ్వాస విడుచుటకు సిద్ధముగా ఉండెను. నీపై ఎవరు దాడి చేశారు? అని వారు అడుగగా, అమ్రూ బిన్ ఉమయ్యా అని సమాధానం చెప్పి ప్రాణాలు విడిచెను. కాని మేము ఉన్న చోటును గూర్చి వారికి చెప్పలేకపోయాడు.

ఆ కాలంలో ఇలాగే జరుగుతుండేది. శత్రువులకు సమాచారం తెలిసినచో వారిలో ఉన్నటువంటి పరస్పర శత్రుత్వం వలన హతమార్చుకునే వారు. కావున వీరు కూడ ఈ విధముగానే భయపడ్డారు. అనగా ఈ వ్యక్తి మనలను చూసాడు, కావున ఇతడు వెళ్ళి మక్కావారికి సమాచారం అందించినచో వారు తమను వెంబడించి హతమార్చేదరు అనే ఆలోచనతో వీరే ముందుగా తమ ప్రాణ రక్షణ కొరకు ఇలా చేసిరి. మొత్తానికి మరల వారిట్లనిరి. అతడు మేము ఉన్న చోటును చెప్పలేకపోయాడు. అలా వారు ఆ వ్యక్తి శవాన్ని తీసుకొని అక్కడి నుండి వెళ్ళిపోయిరి. సాయంత్రం వేళ నేను నా మిత్రుడితో ఇక మనం క్షేమముగా ఉన్నాము అని తెల్పితిని. అలా మేము రాత్రివేళలో మక్కా నుండి మదీనాకు బయలు దేరగా మార్గ మధ్యలో హజ్రత్ ఖుబైబ్ బిన్ అద్ది (రజి) మృతదేశాన్ని కాపాడుచున్నటు వంటి ఒక సమూహంను చూశాము. వారిలో ఒకరు హజ్రత్ అమ్రూ (రజి) వైపు చూస్తూ దేవుని ప్రమాణం! అమ్రూ బిన్ ఉమయ్యను పోలినట్లు అచ్చు ఇతనికి కూడ పోలికలు ఉన్నాయి. ఇలాంటి వ్యక్తిని ఇంతకు ముందు నేను ఎక్కడ చూడలేదు, ఒకవేళ అతడు మదీనాలో లేకుంటే ఇతడే అమ్రూ బిన్ ఉమయ్య అని పిలిచేవాడిని అని అశ్చర్యమును వ్యక్తపర్చెను. ఇక్కడ కూడ అల్లాహ్ తాలా వారి చూపులను మందం చేసెను. మరల ఇట్లనిరి. ఈ తరుణంలోనే హజ్రత్ జబ్బార్ (రజి) హజ్రత్ ఖుబైబ్ (రజి)ను హతమార్చిన బలి పీఠం వద్దకు చేరుకొని వారి (రజి) మృతదేహాన్ని భుజాన వేసుకొన్ని అక్కడి నుండి వేగంగా వెళ్ళిపోయిరి. ఆ దృశ్యంను చూసిన అక్కడి కాపాలదారులు వీరిని వెంబడించ సాగిరి. మరో కథనమలో ఈ విధముగా గలదు. కాపాలా దారులు మత్తులో ఉన్నారు. స్పృహ లేకుండా పడిపోయి ఉన్నారు. వారిలో కొందరు మెలుకొని ఉండగా మరి కొందరు నిద్రమత్తులో ఉన్నారు. మరి కొందరు నిద్ర వలన ఊగుచున్నారు. మొత్తానికి వారు సరిగా దేనిని గుర్తించే స్థితిలో లేరు. అందువలన వీరు (రజి) వెంటనే వారి(రజి) మృతదేహాన్ని తీసుకొని పరుగెత్తిరి. తరువాత గమనించిన కాపాలదారులు వారిని వెంబడించుటకు ప్రయత్నించిరి. కాని హజ్రత్ జబ్బార్ (రజి) అజజ్ ప్రాంతములోని కాలువ వద్దకు చేరుకొని ఆ కాలువపై ఉన్నటు వంటి కర్ర వంతెనను కాలువలోకి నెట్టివేసెను. వారు కూడ వారిని వెంబడించిరి. కాని అల్లాహ్ తాలా ఆ అవిశ్వాసుల చూపులను మందగింప జేసినందున వారికి ఆ కర్ర వంతెన కనిపించలేదు. దానిని వారు వేదకలేక పోయారు. హజ్రత్ అమ్రూ (రజి) మరల ఇట్లు తెల్పిరి. నేను నా మిత్రుడితో అనగా హజ్రత్ జబ్బార్ (రజి)తో నీవు ఇక్కడి నుండి త్వరగా నీ ఒంటెపై వెళ్ళిపొమ్ము. నేను వారిని నీ వెంట రాకుండ అడ్డుకుంటాను అని అన్నాను.

హజ్రత్ అమ్రూ (రజి) మరల ఇట్లనిరి. అలా నేను వారిని అడ్డుకుంటూ వెళ్ళాను. చివరికి మక్కా నుండి 35 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి జబ్‌హనాన్ గుహలోకి చేరుకొని నన్ను నేను కాపాడుకున్నాను.

ఆ తరువాత అక్కడి నుండి కూడ బయలుదేరి మదీనాకు 78 మైళ్ళ దూరంలోఉన్నటువంటి అర్జ్ ప్రాంతానికి చేరుకున్నాను. ఆ తరువాత మళ్ళీ ప్రయాణం ప్రారంభించాను. అలా మళ్ళీ నేను మదీనా నుండి 60 మైళ్ళ దూరంలో ఉన్ననఖీఖ్ ప్రాంతానికి చేరుకున్నాను. అక్కడికి చేరుకోగానే అన్యారాధులైన ఇద్దరు ఖురైష్ వ్యక్తులు నాకు కనిపించారు. వారిని ఖురైష్‌లు మదీనాకు గుఢాచారులుగా పంపినారు. కావున వారిని నేను చూడగానే మీరు గుఢాచారులని నేను పసిగట్టాను. కావున వెంటనే మీరు మీ ఆయుధాలను క్రింద పడవేయండి అని అదేశించాను. కాని వారు అలా చేయలేదు. కావున అక్కడ వారితో పోరాటం జరిగింది. వారిలో ఒకరిని నేను బాణాలతో హతమార్చి, మరొకరిని బంధీగా పట్టుకున్నాను. అలా అతడిని బంధించి మదీనాకు తీసుకవచ్చాను. (సీరతున్నబవియ్యత్, లిఇబ్నే హిష్షామ్‌పుట 885-886, బాబ్ బఅస అమ్రూ బిన్ ఉమయ్య అజ్జుమ్రి లి ఖితాలి అబి సుఫ్యాన్.....దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2001)( అల్ అసాబ ఫిత్తమీజిస్సహాబ సంపుటి 2, పుట 226, ఖబీబ్ బిన్ అద్ది దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1995)(అల్ లుఘాతుల్ హదీస్ సంపుటి 4, పుట 603, కితాబ్ ఈ సంపుటి 3, పుట 46, కితాబ్ ఫా) (ముఅజముల్ బలదాన్ సంపుటి 3, పుట 225, 309, సంపుటి 4, పుట 400)

మరొక కథనము ప్రకారం ఇట్లు గలదు. హజ్రత్ అమ్రూ బిన్ ఉమయ్య జమ్రి (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. హజ్రత్ ఖుబైబ్ (రజి)ను బలి పీఠం నుండి తీసుకవచ్చుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నన్ను ఒంటిరిగా పంపిరి. రాత్రి వేళ నేను అక్కడికి చేరుకొని ఆ బలి పీఠంను ఎక్కుచుండగా ఎవరైనా చూస్తారనే భయం నాలో కల్గింది. కావున వెంటనే నేను దానిని విడిచి పెట్టి రాగా ఆ కర్ర బలిపీఠం ఒక్కసారిగా నేలపై పడింది. ఆ తరువాత ఒక్కసారిగా ఆ కర్రను నేల మింగినట్లుగా నేలలోనే కనుమరుగై పోయింది. అప్పటి నుండి ఇప్పటి వరకు హజ్రత్ ఖుబైబ్ (రజి) ఎముకలు ఎక్కడ దొరకలేదు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 1, పుట 684, ఖుబైబ్ బిన్ అద్ది, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003)

మరొక కథనము ఈ విధముగా కూడ గలదు. దీనిని కూడ హజ్రత్ అమ్రూ బిన్ ఉమయ్య జమ్రి (రజి) యే ఉల్లేఖించారు. నేను హజ్రత్ ఖుబైబ్ (రజి)ను బలిపీఠం నుండి వారి కట్లు విప్పి వారిని త్రాడు సహాయంతో పై నుండి క్రిందికి దింపుచుండగా ఎవరో వస్తున్న అలికిడి విని కొద్దిసేపు దాకున్నాను. ఆ తరువాత మరల నేను క్రిందికి చూడగా హజ్రత్ ఖుబైబ్ (రజి) మృతదేహం మాయమైపోయింది. (అల్ ఇస్తియాబ్ ఫి మఅరుఫతు స్సహాబ, సంపుటి 2, పుట 25, " ఖుబైబ్ బిన్ అద్ది " దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2002).

ఒక విధముగా చూసినచో మొదటి కథనమే సరైనట్లుగా అనిపిస్తుంది. ఎందుకనగా వారి(రజి)ని వెంబడిస్తున్నప్పుడు వారు (రజి)ఆ కర్ర వంతెనను నీటిలోకి త్రోసివేయగా అది నీటి ప్రవాహానికి కొట్టుకొని పోయి ఉండవచ్చును. నది నీటి ప్రవాహం చాలా వేగంగా ఉంటుంది. వివిధ కథనాలు గలవు. మొత్తానికి వారి మృతదేహాన్ని నేల మింగినట్లు ప్రచారం కాసాగింది. (అల్ అసాబఫిత్తమీజుస్సహాబ, సంపుటి 2, పుట 226, ఖుబైబ్ బిన్ అద్ది (రజి), దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2005).

అవిశ్వాసులు ఆ మృతదేహాన్ని అగౌరవపర్చాలని చూశారు. కాని మొత్తానికి అవిశ్వాసుల ఎత్తుగడలు సాగలేకపోయాయి. అలా అల్లాహ్ తాలా హజ్రత్ ఖుబైబ్ (రజి) మృతదేహాన్ని కాపాడెను.

హజ్రత్ ఖుబైబ్ బిన్ అద్ధిని బంధించిన సంఘటన గురించి మరో కథనము ఇట్లు కూడ గలదు. హుజైర్ బిన్ అబూ ఇహాబ్ గారి స్వతంత్ర బానిస మావియ్య మక్కాలో ఉండేవారు. వీరి ఇంట్లోనే హజ్రత్ ఖుబైబ్ బిన్ అద్ధి ఖైదీగా యుండిరి. తద్వారా నిషేధిత మాసాలు పూర్తి గావించబడిన తరువాత వారి(రజి)ను హతమార్చవచ్చునని భావించిరి. మావియ్య తర్వాత కాలంలో ఇస్లాం ఆమె స్వీకరించినది. స్వచ్ఛమైన ముస్లిం మహిళగా పేరు గడించింది. తరువాత కాలంలో వారే స్వయముగా ఈ ఘటణను గూర్చి ఇలా తెల్పినది. అల్లాహ్ తఆలా ప్రమాణముగా నేను హజ్రత్ ఖుబైబ్ కంటే మంచి వ్యక్తిగా ఎవరిని చూడలేదు. నేను వారిని తలుపు సందులోంచి చూసేదానిని. వారు గొలుసులతో బంధించి వుండేవారు. నాకు తెలిసినంత వరకు ఆ సమయంలో ప్రపంచంలోనే ఎక్కడ ద్రాక్ష ఫలములు ఉండేవి కావు. అనగా ఆ ప్రాంతములో ఎక్కడ ద్రాక్ష ఫలాలు లభించేవి కావు. కాని ఒక మనిషి తలకు సమానమైన మోతాదులో హజ్రత్ ఖుబైబ్ వద్ద ద్రాక్ష ఫలముల గుచ్ఛ వుండెది. అనగా చాలా పెద్ద ద్రాక్ష గుచ్ఛ అది. వాటినే వారు అహారముగా తీసుకునేవారు. అది అల్లాహ్ అందించిన ఆహారము తప్ప మరేమి కాకుండెను. హజ్రత్ ఖుబైబ్ (రజి) తహజ్జుద్‌లో పవిత్ర ఖుర్ఆన్ పఠించేవారు. స్త్రీలు దానిని విని రోధించేవారు. అటుల వారి(రజి)పై ఆ స్త్రీలకు కనికరం కలిగేది.

మరల వారిట్లు తెల్పిరి. ఒక రోజు నేను వారిని ఓ ఖుబైబ్ ! నీకేమైనా అవసరమున్నదా? అని అడిగితిని. కాని వారు అందుకు ఎలాంటి ఇతర కోరకలు కోరుకోకుండా నాకు కొంచం చల్లటి మంచినీరు కావాలని, విగ్రహాల ముందు కోసిన జంతువుల మాంసంను నాకు ఇవ్వకూడదని, అనగా మీరు దేవతల పేర్ల మీద బలిచ్చిన మాంసంను అహారముగా నాకు ఇవ్వకుము అని, మూడవ విషయమేమనగా వీరు నన్ను హతమార్చాలని నిర్ణయించుకున్న రోజును గూర్చి నాకు తెలుపుము అని కోరిరి. మరల వీరిట్లు తెల్పిరి. నిషేధిత మాసాలు పూర్తికాగానే వారు హజ్రత్ ఖుబైబ్ (రజి)ను హతమార్చుటకు తేదిని నిర్ణయించుకొనిరి. అందుకు నేను ఈ విషయాన్ని వారికి తెలియజేశాను. మరల ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణం! వారు (రజి) తమ మరణంను గూర్చి ఎలాంటి చింతనను కల్గి లేకుండెను. పైగా వారు నాతో ఎంతో నిర్మలముగా గడ్డం చేసుకొనుటకు ఒక మంగలి కత్తిని ఇవ్వమని కోరిరి. మరల వారిట్లనిరి. నేను నా కుమారుడైన అబూ హుస్సైన్ ద్వారా ఆ మంగలి కత్తిని పంపినాను. మరల ఇట్లనిరి. ఆ బాలుడు మావియ్య స్వంత కుమారుదు కాదు. కేవలం పెంచిన కుమారుడు మాత్రమే. బాలుడు వెళ్ళిన తర్వాత నా కుమారుడు అతని వద్ద వున్నాడు, అతడు ఆ కత్తితో ప్రతీకారము తీసుకొనవచ్చును, నేనెందుకు ఇలా చేసితిని?. ఖుబైబ్ ఆ బాలుడిని హతమార్చును. పురుషునికి బదులు పురుషుడు అని భావించ సాగితిని. కథనములో ఈ విధముగా గలదు. ఆ బాలుడు ఆడుకుంటూ ఆడుకుంటూ వారి వద్దకు చేరుకున్నారు. అప్పటికి వారి చేతిలో మంగలి కత్తి గలదు. కాని మరొక కథనములో మాత్రం గలదు. ఆ బాలుడికి తెలివి తేటలు గలవు. అతని చేతిలో వస్తువును పంపే వయస్సులో ఉన్నాడు. అందుకే ఆమే ఆ మంగలి కత్తిని ఆ బాలుడి చేతికిచ్చి పంపించిరి. కావున ఆమే " ఈ బాలుడు అతని వద్దకు చేరుకోగానే మీరు నన్ను హతమార్చు తున్నారు కావున, నేను కూడ మీ ఈ బాలుడిని హతమార్చుదును" అని బెదిరించవచ్చును అని ఆలోచించ సాగెను. మరల వారిట్లనిరి. కాని ఆ తరువాత నా కుమారుడు ఆ మంగలి కత్తిని తీసుకొని వారి (రజి) వద్దకు చేరగానే వారు ఆ కత్తిని తీసుకుంటూ సరదాగా ఆ బాలుడితో నీవు చాలా ధైర్యశాలివి. మీ తల్లి గారికి నేను ద్రోహం చేస్తాననే ఆలోచన రాలేదా?. నీ చేతిలో నా వద్దకు మంగలి కత్తిని పంపించినది. నిజానికి మీరు నన్ను హతమార్చాలని నిర్ణయించుకున్నారు అని అనెను. మరల హజ్రత్ మావియ్య ఇట్లు తెల్పిరి. ఖుబైబ్ (రజి) గారి మాటలను నేను విన్నాను. అందుకు నేను వారితో ఇట్లన్నాను. ఓ ఖుబైబ్! నేను అల్లాహ్ తఆలా సంరక్షణ వలన భయపడలేదు. నేను మీ దేవున్ని నమ్మి ఈ బాలుని ద్వారా కత్తి పంపించితిని. అంతేగాని నువ్వు దానితో నా కుమారుణ్ణి హత్య చేయుటకు నేను కత్తి పంపలేదు. అందుకు బదులుగా ఖుబైబ్ ఇట్లనిరి. నేను ఈ బాలుణ్ణి హత్య చేయను. మేము మా ధర్మములో తిరుగుబాటును ధర్మబద్ధముగా భావించము. ఇంకా ఆమె ఇట్లనిరి. ప్రజలు రేపు ఉదయం నిన్ను ఇక్కడి నుండి తీసుకెళ్ళి హత్య చేయనున్నారని నేను ఖుబైబ్‌నకు తెలిపితిని. ప్రజలు మరుసటి రోజు వారిని గొలుసులతో బంధించి తన్‌యీమ్ తీసుకెళ్ళిరి. మక్కా నుండి మదీనా మార్గాన మూడు మైళ్ళ దూరములో ఈ ప్రాంతమున్నది. ఖుబైబ్ ఉదాంతం చూడడానికి పిల్లలు, స్త్రీలు, బానిసలు అనగా మక్కాలోని చాలా మంది అక్కడికి చేరుకొనిరి. అప్పుడు మక్కాలో ఎవరు లేకుండిరి.

వారు ప్రతీకారం తీర్చుకొనుటకు సిద్ధముగా ఉన్నారు. బదర్ యుద్ధంలో హత్యగావించబడిన తమ పూర్వికుల ప్రతీకారంను వీరు తీర్చుకొనుటకు సిద్ధముగా ఉన్నారు. ప్రతీకారం తీర్చుకునేవారు తమ కన్నులు చల్లబర్చుటకు, ప్రతీకారం తీర్చుకోలేని వారు, ఇస్లాం మరియు ముసల్మానుల పట్ల ద్వేషంను కల్గియున్న వారు, తమ వ్యతిరేకతను ప్రదర్శించుటకు, ఆనందానుభూతిని పొందుటకు వారి(రజి)ను ఏ విధముగా హతమార్చుదురో చూడాలనే ఉత్సాహంతో అక్కడికి చేరుకొనిరి. ఆ తరువాత హజ్రత్ ఖుబైబ్ (రజి)ను మరియు వారి మిత్రులు హజ్రత్ జైద్ బిన్ దసన్నను ఇరువురిని తన్‌అయిమ్ ప్రాంతమునకు చేర్చినప్పుడు అవిశ్వాసుల కోరిక మేరకు ఒక పొదువాటి కర్రను భూమిలో నాటిరి. వారు ఆ కర్ర వద్దకు హజ్రత్ ఖుబైబ్ (రజి)ను తీసుకొని వెళ్ళినప్పుడు వారు ఆ అవిశ్వాసులతో నాకు రెండు రకాతుల నమాజ్ సల్పుటకు తగు వ్యవధి లభించునా? అని ప్రశ్నించిరి. అందుకు వారు అవునని సమాధానమిచ్చిరి. అప్పుడు హజ్రత్ ఖుబైబ్ (రజి) సంక్షిప్తముగా రెండు రకాతుల నమాజ్‌ను సల్పిరి. ఎక్కవ సమయం తీసుకోలేక పోయారు. ఇది ఆ మహిళ కథనము. (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 8, పుట 399, మావియ్యాతుల్ మౌలాతు జహీర్.దారుల్ అహయాతు తరాసుల్ అరబి, బెహ్‌రూత్ 1996) (సహి బుఖారి కితాబుల్ జిహాద్, బాబ్ హల్ యసాసిర్ అర్రజిల్?. హదీస్ 3045)( ఉసదుల్ ఘాబా సంపుటి 1, పుట 683, హోషియా ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

ఇబ్నే సఅద్ చేసిన కథనములో హజ్రత్ మావియ్య హుజైరా బిన్ అబూ ఉహాబ్ యొక్క స్వతంత్ర బానిసరాలు. వీరి గృహములోనే హజ్రత్ ఖుబైబ్ (రజి) బంధించబడిరి.

కాని అల్లామా ఇబ్నే అబ్దుల్ బర్ర్ కథనము ప్రకారం హజ్రత్ ఖుబైబ్ (రజి) ఉక్బా గృహములో బంధించబడిరి. ఉక్బా భార్య వారి(రజి)కి భోజనంను ఏర్పాటు చేసేవారు. భోజనం చేయు సమయంలో సంకెళ్ళను విడిచేవారు. (అల్ ఇస్తియాబ్ ఫి మాఅరుఫతు స్సహాబ, సంపుటి 2, పుట 25, ఖుబైబ్ బిన్ అద్ధి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002).

అల్లాహ్ ఇబ్నే అసీర్ జజ్రి ఇలా ఉల్లేఖించిరి. అల్లాహ్ మార్గములో సిలువ వేయబడిన అనుచరులలో హజ్రత్ ఖుబైబ్ (రజి) మొదటి వారు. ( ఉసదుల్ ఘాబా ఫి మారుఫతు స్సహాబ, సంపుటి 1, పుట 683, ఖుబైబ్ బిన్ అద్ధి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2003).

అనగా ముందుగా ఒక కర్ర మొద్దును భూమిలో నాటి, ఆ తరువాత ఆ మొద్దుపై వీరి(రజి)ని బంధించి హతమార్చిరి.

ఈ ఘటణను గూర్చి హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లు వ్రాసిరి. " ఈ ఉదాంతమును చూచుటకు మక్కా

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసా దించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

నాయకుడు అబుసుఫ్యాన్ కూడ అక్కడికి చేరుకొనెను. అతడు ఆ సమయంలో జైద్‌నుద్దేశిస్తూ " మీకు బదులుగా ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఈ సిలువపై వ్రేలాడబడుచూ, మీరు మీ ఇళ్ళలో విశ్రాంతి తీసుకోవడం మీకు ఇష్టం లేదా? అని ప్రశ్నించెను. అందుకు జైద్ (రజి) ఎంతో కోపంతో "అబూసుఫ్యాన్ నీవు ఏం మాట్లాడు చున్నావు?. దేవుని ప్రమాణం! ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పాదానికి మదీనాలోని వీధిలో ముళ్ళు గ్రుచ్చుకోవడం ఇష్టపడని మేము వారి మేలుకోసం మరణించడంనే ఉత్తమముగా భావించెదము" అని సమాధానమిచ్చెను. ఈ అభిమానభరిత సమాధానంతో అబూసుఫ్యాన్ ప్రభావితుడు కాకుండ ఉండలేక పోయెను. అనగా అబూ సుఫ్యాన్ ఈ సమాధానం విన్న తరువాత ప్రభావితం కాకుండా ఉండలేక పోయాడు. అందుకే అతడు ఆశ్చర్యముతో జైద్ వైపు అలా చూస్తూనే ఉండి పోయాడు. వెంటనే నెమ్మదించిన గొంతుతో " ముహమ్మద్ పట్ల ముహమ్మద్ అనుచరులు చూపుతున్న అభిమానంను ప్రపంచంలో మరెవ్వరు కూడ ఇతరుల పట్ల చూపలేదని నేను దేవుని ప్రమాణ పూర్తిగా సాక్ష్యమిస్తున్నాను అని తెలిపెను. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 262-263)

ఇది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారి అనుచరులకు ఉన్నటువంటి అభిమానం. వారి (స) కోసం ప్రాణాలను అర్పించు ప్రామాణికం. అనుచరుల పట్ల అల్లాహ్ తాలా కూడ ఏ విధముగా వ్యవహరించాడు అనే విషయం కూడ ఇక్కడ మనకు అర్థమవుతున్నది. అనుచరుల ప్రామాణికం కూడ మనకు అర్థమవుతున్నది. పైగా జైద్ బిన్ దస్న (రజి)ఇట్లనిరి. నేను దైవమార్గములో ప్రాణాలు అర్పిస్తున్నప్పుడు నా మృతదేహం కుడివైపు పడుతుందా? ఎడమవైపు పడుతుందా? ముందకు పడుతుందా? వెనుకకు పడుతుందా? అని ఆలోచించవలసిన అవసరం లేదు. నేను కేవలం దేవుని ప్రీతి కొరకు ప్రాణాలు అర్పిస్తున్నాను అని తెల్పిరి. (ఉసదుల్ ఘాబా ఫి మాఅరుఫతు స్సహాబ, సంపుటి 1, పుట 683, ఖుబైబ్ బిన్ అద్ది (రజి), దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2003).

హజ్రత్ ఖుబైబ్ (రజి) తనలో ఉన్నటువంటి కోరికను వారు తమ మరణం కన్న ముందే తెలియజేయడం జరిగింది. అది కూడ రెండు రకాతుల నమాజ్ సలుపడం, అల్లాహ్ ముందు మోకరిల్లడం. మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సలాం తెలుపడం. ఇవే వారి (రజి) కోరికలు, ఆకాంక్షలు. అల్లాహ్ తాలా కూడ వారి కోరికలను పూర్తి చేసి చూపెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికి ఉన్నటు వంటి అభిమానం ఎంత గొప్పదనగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పాదానికి ముళ్ళు గ్రుచ్చుకున్న సమయంలో అనుచరులు క్షేమముగా ఉండడాన్ని కూడ అనుచరులు భరించలేకపోయేవారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఏదేని చిన్న పాటి బాధ కల్గినను అనుచరులు తట్టుకునేవారు కాదు. అందుకు తమ ప్రాణాలను అర్పించుటకు సిద్ధముగా ఉండేవారు. అందుకే వీరు అల్లాహ్ తాలా ప్రీతిని పొందినారు.

ప్రస్తావించబడుచున్న మరో అనుచరులు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ ఉబై బిన్ సలూల్. హజ్రత్ అబ్దుల్లాహ్ ఖజ్‌రజ్ తెగలోని బనూ ఔఫ్ శాఖకు చెందిన వారు. దాంబికుల నాయకుడు అబ్దుల్లాహ్ ఉబై బిన్ సలూల్ కుమారులు వీరు. వినమ్రులు, విశ్వసనీయులైన అనుచరులు. హజ్రత్ అబ్దుల్లాహ్ తల్లిగారి పేరు ఖౌలా బిన్త్ మున్జిర్. (సీరతున్నబవియ్యా లి ఇబ్నే హష్షామ్, పుట 468, అల్ అన్సారు వ మిన్ మఅహుం. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2001). (అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 408, అబ్దుల్లాహ్ బిన్ అబ్దులాహ్. దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్1990)

మూర్ఖత్వ కాలములో హజ్రత్ అబ్దుల్లాహ్ హుబ్బాబ్ అనే పేరుతో పిలువబడేవారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పేరును మార్చి అబ్దుల్లాహ్ అని నామకరణం చేసిరి. హుబ్బాబ్ అనగా షైతాన్ అని అర్థం. అబ్దుల్లాహ్ బిన్ ఉబైయి దాది పేరు సులూల్. ఈమే ఖజ్అ తెగకు చెందినవారు. ఉబై తన తల్లి వలన ప్రసిద్ధులు. అందుకే అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ అని పిలువబడేవారు. అబ్దుల్లాహ్ బిన్ ఉబైయి బిన్ సులూల్ అబూ ఆమిర్ రాహిబ్ గారి పిన్నమ్మ కుమారుడు. నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ గూర్చి ప్రజలలో చర్చించేవారిలో అబూ ఆమిర్ కూడ ఒకరు. అనగా అతి త్వరలో ఒక ప్రవక్త అవతరించును, కావున వారిని తప్పకుండా విశ్వసించాలని వీరు ప్రజలకు తెలిపేవారు. పైగా హుజూర్ (స) అవతరణ గూర్చి మరియు వారిని స్వీకరించవలెనని వాగ్దానాలు తీసుకునేవాడు. అబూ ఆమిర్ అజ్ఞాన కాలంలోనే ఖద్దర్ వస్త్రములను ధరించేవారు, సన్యాసంను ఎంచుకొని, అందుకు తగిన వస్త్రములను ధరించేవారు. కాని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రవక్త అవతరింప జేసినప్పుడు ఇతడు హుజూర్ (స) విశ్వసించకుండా తిరస్కరించెను. అసూయ మరియు ఈర్ష్యకు గురి అయ్యి, ద్వేశించసాగెను. అలా చివరికి అవిశ్వాసుడిగానే మిగిలిపోయెను. అతడు అవిశ్వాసులతో కలసి బదర్‌లో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పోరాడుటకు వచ్చినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి దుష్టుడు అని పేరు పెట్టిరి. (అత్తబుకాతుల్ కుబ్రా లిఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 408-409) అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్, లిబ్నాన్ 1990)

హజ్రత్ అబ్దుల్లాహ్ సంతానంలో ఉబాదాహ్, జలీహా, ఖైసమా, ఖౌలి, ఇమామలను గూర్చి ప్రస్తావించడం జరిగింది. హజ్రత్ అబ్దుల్లాహ్ ఇస్లాం స్వీకరించిరి. వారు మంచి ముస్లింగా పేరు గాంచిరి. వీరు గొప్ప అనుచరులలో పరిగణింపబడేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిసి హజ్రత్ అబ్దుల్లాహ్ బదర్, ఉహద్‌తో పాటు ఇతర యుద్ధములన్నిటిలో పాల్గొనిరి. ఇస్లాం కంటే పూర్వమే హజ్రత్ అబ్దుల్లాహ్‌కు వ్రాయడం, చదదవడం వచ్చేది. హజ్రత్ అబ్దుల్లాహ్ ద్వారా హజ్రత్ ఆయిషా రజియల్లాహు తఆలా అన్‌హు కొన్ని హదీసులు తెలిపిరి. దైవవాణి లేఖకునిగా కూడ హజ్రత్ అబ్దుల్లాహ్‌కు సత్కారము లభించినది. ( అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 409, అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 1990), (సీరత్ సహాబ రచయిత సయీద్ అన్సారి, సంపుటి 3, పుట 425, దారుల్ ఇషాఅత్ ఉర్దూబాజార్ కరాచి, 2004).

ఒక కథనములో ఇట్లు గలదు. ఉహద్ యుద్ధములో హజ్రత్ అబ్దుల్లాహ్ ముక్కు తెగిపోయింది. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారికి స్వర్ణంతో తయారు చేసిన ముక్కును పెట్టించండి అని ఆదేశించిరి. కాని మరొక కథనములో ఇలా గలదు. ఉహద్ యుద్ధములో హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) గారి రెండు దంతములు

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాక్యములు | **"ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు"** **(మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

విరగిపోయినవి. అప్పుడు వాటి బదులు స్వర్ణ దంతములు పెట్టించుకొమ్మని వారిని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఉల్లేఖుడు ఇలా తెలిపెను. పై రెండు కథనాలలో బహుశా దంతాలు విరిగిన కథనమే ప్రాచుర్యమైనది మరియు సరైనదిగా ఉంది. (ఉసదుల్ ఘాబా ఫీ మాఅరుఫతు స్సహాబ, సంపుటి 3, పుట 298, అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2008).

పైన తెల్పినట్లుగానే దంతముల కథనము సరైనదై యుండవచ్చును. కొన్ని సందర్భాలలో కొన్ని విషయాలను చేర్చడం జరుగుతుంది. కొన్ని సందర్భాలలో సందేశమును అర్థం చేసుకోలేక పోతాము. కావున ముక్కు కథనము సరికాదు, దంతాల కథనమే సరైనది. యుద్ధములో దంతాలు విరిగి ఉండవచ్చును. కావున ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వర్ణపు దంతాలను పెట్టించుకొమ్మని ఆదేశించిరి. సహజముగా కూడ పెట్టుడు దంతాలుగా బంగారపు దంతాలను వాడుతుంటారు. ఆ కాలంలో కూడ పళ్ళకు అంటుపళ్ళు పెట్టించుకునేవారు.

వచ్చే సంవత్సరం మనము మరల బదర్ మైదానములో కలుస్తామని ఉహద్ యుద్ధము సందర్భమున అబూసుఫ్యాన్ సవాలు విసిరెను. ఈ విషయమును తెల్పుచూ హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) గారు సీరత్ ఖాతమున్నబీయ్యీన్‌లో అనేక అంశాలను ఆధారము చేసుకొని ఈ విధముగా వ్రాసిరి.

వచ్చే సంవత్సరము మీకు మాకు మరల బదర్ మైదానంలో యుద్ధం జరుగును అని ఉహద్ యుద్ధం తరువాత యుద్ధ మైదానం నుండి తిరిగి వెళ్ళుచూ అబూ సుఫ్యాన్ సవాల్ విసిరెను. సవాలును స్వీకరిస్తున్నామని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటించిరి. కావున రెండవ సంవత్సరం అనగా హిజ్రి 4వ సంవత్సరము షవ్వాల్ నెల చివరలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సుమారు 15 వందల మందిని తీసుకొని మదీనా నుండి బయలు దేరిరి. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లా బిన్ అబ్దుల్లా బిన్ ఉబై బిన్ సులూల్‌ను మదీనాకు అమీరుగా నియమించిరి. అలా హుజూర్ (స) అబ్దుల్లాహ్‌ను మదీనాకు అమీర్‌గా నియమించి సైన్యంను తీసుకొని వెళ్ళిరి. మరో వైపు అబూసుఫ్యాన్ బిన్ హరబ్ కూడ రెండు వేల మంది ఖురైషీలతో కూడిన సైన్యమును తీసుకొని మక్కా నుండి బయలు దేరెను. గత సంవత్సరము ఉహద్ యుద్ధంలో విజయం సాధించినను, ఇంత పెద్ద సైన్యము తన వెంట వున్నను అతడు లోలోపల భయపడుచుండెను. ఇస్లాంను నాశనం చేయాలనే పట్టుదలను కల్గి ఉన్నప్పటికి అధిక సైన్యంను ప్రోగు చేసుకోకుండా ముస్లింలతో తారసపడడం మంచిది కాదనే కీడు అతనిలో ఘోషించుచుండెను. అందుకే అతడు మక్కా నుండి సైన్యంను తీసుకొని బయలు దేరుటకు ముందు నిష్పక్షపాత ధోరణి గల తెగకు చెందిన నయీమ్ అనే ఒక వ్యక్తిని మదీనాకు పంపుచూ, నీవు ఏ విధముగానైన ముసల్మానులను భయభ్రాంతులకు గురిచేసి, కల్పితాలు సృష్టించి వారిని మదీనా నుండి బయటికి వెళ్ళకుండా చూడుమని నచ్చజెప్పెను. కావున అతడు మదీనా చేరుకొని ఖురైషీల శక్తి, సన్నాహాల గురించి అసత్య కథనములు వినిపించి ముస్లిములలో భయాందోళన కలిగించుటకు ప్రయత్నించెను. ఫలితముగా కొందరు బలహీన విశ్వాసులు ఆ యుద్ధములో పాల్గొనుటకు వెనుకాడు చుండిరి. కాని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లిములకు నచ్చచెప్పి వారిని ప్రోత్సహించిరి. ఆపై అనుచరులను ఉద్దేశించి ఇట్లు “ మనం అవిశ్వాసుల సవాల్‌ను స్వీకరిస్తూ ఈ తేదిన యుద్ధానికి వచ్చెదమని మాట ఇచ్చాము. కావున మనం నేడు ఈ విషయంలో వెనుకంజ వేయకూడదు. తుదకు నేను ఒంటరిగా వెళ్ళవలసి వచ్చినా వెళ్ళుదును కాని వాగ్దాన భంగం చేయను. మీరు బయపడుచున్నారు. ఒకవేళ ఒంటరిగా వెళ్ళవలసి వచ్చినను నేను వెళుటకు సిద్ధముగా ఉన్నాను. శత్రువులకు ఎదురుగా నిలబడి ఒంటరిగానే పోరాడుతాను.'' ప్రసంగించిరి. ఈ ప్రసంగం విన్న తరువాత ముసల్మానులలో ఉన్న భయం మెళ్ళమెళ్ళగా తగ్గిపోవడం జరిగింది. అప్పుడు ముస్లిముల మనోధైర్యము రెట్టింపైనది. కావున వారు యుద్ధమునకు బయలు దేరుటకు సిద్ధమైరి.

ఇలా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 1500ల మంది అనుచరులతో మదీనా నుండి బయలు దేరిరి. అటు నుండి అబూసుఫ్యాన్ రెండు వేల మంది సైనికులతో మక్కా నుండి బయలు దేరెను. కాని దైవికముగా ముస్లిములు తమ వాగ్దానము ప్రకారము బదర్ మైదానమునకు చేరుకొన్నారు. కాని ఖురైషీల సైన్యము కొంచెం ముందుకెళ్ళి వెను దిరిగి మక్కాకు చేరుకొన్నది. ఇలా ఎందుకు జరిగినదనగా, వారు ఎందుకు తిరిగి వెళ్ళారనగా, అబూ సుఫ్యాన్‌కు నయీమ్ వ్యక్తి చేసిన ప్రయత్నాలు ఫలించలేదని తెలిసినప్పుడు, ముసల్మానులను భయభ్రాంతులకు గురి చేయాలని పంపిన వ్యక్తి ముసల్మానులను భయపెట్టలేక పోయినందుకు మరియు ముసల్మానులు మదీనా నుండి యుద్ధం కొరకు భయలు దేరినారనే విషయం తెలియగానే అబూసుఫ్యాన్‌కు భయం వేసింది. అందుకని మార్గ మధ్యలోనే సైన్యంతో ఈ సంవంత్సరము కరువు అధికముగా గలదు. యుద్ధం వలన ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతాయి. కావున ఈ పరిస్థితులలో యుద్ధం చేయడం సరికాదు. వచ్చే సంవత్సరము సుభిక్షముగా ఉన్నప్పుడు, పరిస్థితులు అనుకూలముగా ఉన్నప్పుడు అన్ని రకాలుగా సిద్ధమై మదీనాపై దాడి చేద్దాం అని నచ్చజెప్పి సైన్యాన్ని వెనుకకు తీసుకొని వెళ్ళెను.

మొత్తానికి ముస్లిముల సైన్యము ఎనిమిది రోజుల వరకు బదర్‌లో విడిది చేసెను. ఆ మైదానంలో ప్రతి సంవత్సరం జుల్ ఖాయిదా ప్రారంభంలో జాతర నిర్వహించ బడుతుంది. కావున అనుచరులు ఆ జాతరలో వ్యాపారం చేసి చాలా లాభాలను గడించారు. ఆ 8 రోజుల వ్యవధిలోనే వారు తమ సంపదను రెట్టింపు చేసుకున్నట్లు కూడ చెప్పుకోవడం జరుగుతుంది. వారి వద్ద ఉన్నటు వంటి మూల ధనంతో చేసిన వ్యాపారం వలన జాతర ముగిసిన రోజు నాటికి వారి మూల ధనం రెట్టింపు అయ్యింది. కాని ఖురైషీయుల సైన్యము రాలేదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ నుండి బయలు దేరి మదీనా తిరిగి వచ్చేసిరి. ఖురైష్‌లు మక్కాకు చేరుకొని మరల యుద్ధానికి కావలసిన సన్నాహాలు ప్రారంభించారు. ఈ యుద్ధము బదరుల్ మౌయిద్ (వాగ్దాత్త యుద్ధము) అనబడును. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 529–530, హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి)).

హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) హజ్రత్ అబూబకర్ (రజి) ఖిలాఫత్ కాలంలో అనగా హిజ్రి 12వ సంవత్సరమున జరిగిన యమామా యుద్ధంలో వీరమరణం పొందిరి. (అల్ ఇస్తియాబ్ ఫి మాఅరుఫతు స్సహాబ, సంపుటి





3, పుట 72, అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ అన్సారి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్. 2010)

సహి బుఖారిలో హజ్రత్ అబ్దుల్లాహ్ (రజి) తండ్రి అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్‌ను గూర్చి ఒక కథనము గలదు. వీరికి ఈ కథనాలతో సంబంధము లేకున్నను నేను వీటిని చారిత్రాత్మక ఘటాలు తెలియపర్చుటకై తెలియజేయుచున్నాను.

హజ్రత్ ఉసామా బిన్ జైద్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక గాడిదపై ప్రయాణం చేయుచుండిరి. ఆ గాడిదపై ఫిదక్‌లో తయారు చేసిన చాదర్‌ను పర్చిరి. హుజూర్ (స) హజ్రత్ ఉసామా బిన్ జైద్(రజి)ను తమ వెనుకాల కూర్చొబెట్టుకొనిరి. హుజూర్ (స) ఆ సమయంలో బనూ హారిస్ బిన్ ఖజ్‌రజ్ తెగవారు ఉన్నటువంటి వీధిలో హజ్రత్ సయీద్ బిన్ ఉబాదహ్ (రజి) ను పరామర్శించుటకు వెళ్ళుచుండిరి. ఈ ఘటన బదర్ యుద్ధము కన్న ముందు జరిగిన ఘటన. హజ్రత్ ఉసామా (రజి) మరల ఇట్లు తెల్పిరి. హుజూర్ (స) ప్రయాణం చేస్తూ అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ ఉన్నటు వంటి సమూహం సమీపం నుండి వెళ్ళుచుండిరి. ఈ ఘటన అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ ఇస్లాంను స్వీకరించడానికి ముందు జరిగినది. వాస్తవానికి అతడు దాంబికతతో ఇస్లాంను స్వీకరించెను. కాని అప్పటి వరకు అతడు ఇస్లాంను స్వీకరించలేదు. ఆ సమూహంలో కొందరు అన్యారాధులు, కొందరు యూదులు, కొందరు ముస్లిములు కూర్చొని ఉన్నారు. అందరు కలసి మెలసి ఉండేవారు. ఆ సమూహంలో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ (రజి) కూడ కూర్చొని ఉన్నారు. ఆ సమయంలో ఆ గాడిద నడుస్తున్నప్పుడు వచ్చిన దుమ్ము ఆ సమూహంపైకి వ్యాపించినప్పుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై తన దుప్పటితో తన ముక్కును కప్పుకొని బహుశా హుజూర్ (స)ను ఉద్దేశిస్తూ మాపై దుమ్మును రేపకుము అని అనెను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సలాం తెల్పి, ఆ గాడిద నుండి క్రిందికి దిగి వచ్చిరి. హుజూర్ (స) వారందరిని అల్లాహ్ వైపు ఆహ్వానించిరి. వారికి పవిత్ర ఖుర్ఆన్ చదివి వినిపించిరి. అందుకు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ ఇట్లనెను. ఓ వ్యక్తి! మీరు చెప్పిన విషయాల కంటే మంచి విషయమే లేదా?. సరే మంచిది. మీరు చెప్పినదే సరైనది కావచ్చును. లేదా నీదృష్టిలో ఇంతకు మించిన మరొక విషయమే లేదా?. అలాకానిచో ఇవి కాకుండా మరే విషయమైన చెప్పవచ్చును కదా? అని కూడ అర్థాలు వచ్చును. మొత్తానికి ఏ విధముగా అనువాదం చేశారు అని చూసినచో వాస్తవం తెలుస్తుంది. మొత్తానికి అతడు ఇట్లనెను. సరే మీరు చెప్పునది సరైనదే అయినప్పటికి, మీ వద్ద ఇంతకు మించిన మరోక విషయం లేకున్నచో మీరు మా సమూహంలోకి వచ్చి మమ్ములను బాధించకుము. మీరు మీ ఇంటికి వెళ్ళిపొమ్ము. మీ వద్దకు వచ్చిన వారికి మీరు ప్రచారం చేసుకొనుము అని అనెను. అందుకు అబ్దుల్లాహ్‌బిన్ రవాహ్ (రజి) ఈ సంభాషణలను విన్న తరువాత ఇట్లనిరి. అలా కాదు. ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు మా సమూహాల వద్దకు రండి. ఆ బోధనలను మాకు నేర్పించండి. మాకు ఆ బోధనలు నచ్చాయి అని విన్నవించుకొనిరి. అప్పుడు ముసల్మానులు, యూదులు, అన్యారాధులు ఒకరినొకరు దూషించుకోవడం జరిగింది. వారు ఒకరిపై మరొకరు దాడి చేసుకొనుటకు సిద్ధముగా ఉన్నట్లుగా పరిస్థితి కనిపించుచుండెను. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి ఆవేశాన్ని చల్లార్చిరి. వారికి నచ్చజెప్ప సాగిరి. చివరికి వారు శాంతించిరి. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ గాడిదపై ప్రయాణం చేస్తూ అక్కడి నుండి వెళ్ళిపోయిరి. అలా హుజూర్ (స) హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) వద్దకు చేరుకొనిరి. నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వారితో "ఓ సఅద్! నా గురించి అబూ హుబ్బాబ్ అన్న మాటలను నీవు వినలేదా?. " అని ప్రశ్నించిరి. ఇక్కడ అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ అని అర్థం. అతడు నన్ను ఈ విధముగా అన్నాడు. వారికి జరిగినదంతయు వివరించినారు. అందుకు హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) ఇట్లనిరి. ఓ రసూలుల్లాహ్! మీరు వారిని క్షమించుము. అతనిని మన్నించుము. మీపై పవిత్ర గ్రంథమును అవతరింపజేసిన ఆ దేవుని ప్రమాణముగా తెల్పుచున్నాను. మీపై అవతరింప జేసిన సత్యాన్ని అల్లాహ్ ఇక్కడికి తీసుకవచ్చాడు. ఈ నగర వాసులు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్‌ను తమ నాయకుడిగా ఎన్నుకొని అతనికి బాధ్యతలు అప్పగించాలని భావించిరి. కాని అల్లాహ్ తాలా మీకు అనుగ్రహించినటు వంటి సత్యం వలన అతనికి ఆ అవకాశాన్ని కల్పించకూడదని నిర్ణయించు కున్నందున అతనిలో ఈర్ష్య అనే జ్వాల చెలరేగింది. అందుకే అతడు మీతో అలా వ్యవహరించాడు అని తెలిపెను. హుజూర్ (స) ఈ విషయాన్ని తెలుసుకొని అతనిని క్షమించివేసిరి. అలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరులు అల్లాహ్ తాలా ఆదేశించినట్లుగా యూదులను, అన్యారాధులను క్షమించేవారు. వారు సృష్టించే సమస్యలపై, బాధలపై సహనంను పాటించేవారు. ఈ విషయంను అల్లాహ్ తాలా సూరయే ఆలే ఇమ్రాన్ సూక్తి 187లో ఈ విధముగా తెలిపెను.

وَلَتَسْمَعُنَّ مِنَ الَّذِينَ أُوتُوا الْكِتَابَ مِن قَبْلِكُمْ وَمِنَ الَّذِينَ أَشْرَكُوا أَذًى كَثِيرًا

అనగా మీ కంటే పూర్వము గ్రంథము ఇవ్వబడిన వారి నుండి, అన్యారాధుల నుండి మీరు తప్పకుండా బాధించు విషయాలను ఆలకించెదరు. మరల అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను.

وَدَّ كَثِيرٌ مِّنْ أَهْلِ الْكِتَابِ لَوْ يَرُدُّونَكُم مِّن بَعْدِ إِيمَانِكُمْ كُفَّارًا حَسَدًا مِّنْ عِندِ أَنفُسِهِم

అనగా, గ్రంథము పొందినవారిలో అనేకులు మీరు విశ్వసించిన తరువాత మిమ్ములను మీ విశ్వాసాల నుండి దూరం చేసి మిమ్ములను అవిశ్వాసులుగా మార్చుటకు ప్రయత్నించాలని ఆశిస్తున్నారు. అందుకు కారణం వారి హృదయాలలో ఈర్ష్య పెరిగిపోయింది. కావున అల్లాహ్ తన ఆదేశాన్ని అవతరింపజేయునంత వరకు వారిని మన్నించుము. వారిని క్షమించుము. నిశ్చయముగా అల్లాహ్ అన్నింటిని సర్వాధికారి.

నిజానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ క్షమించుటకే ప్రాధాన్యతనిచ్చేవారు. అల్లాహ్ తాలా వారికి ఇలా వ్యవహరించుమనే ఆదేశించెను. చివరికి అల్లాహ్ తాలా వారికి అనుమతినిచ్చెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని బదర్ మైదానంలో ఎదురించిరి. ఆ యుద్ధములో అల్లాహ్ తఆలా అవిశ్వాసులైన ఖురైషీలలోని పెద్ద పెద్ద నాయకులను హతమార్చెను. అప్పుడు ఇప్పుడీ సంఘము చాలా మెరుగైనదని అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్, అతని సన్నిహితులు అనుకొనిరి. కావున వారు ఇస్లాంపై స్థిరంగా వుంటామని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హస్తమున బైఅత్ చేసిరి. (సహీ బుఖారి, కితాబుల్ తఫ్సీర్, బాబ్ వ తస్‌మిఅయుని మినల్లజీన ..... హదీస్ 4566)

బదర్ యుద్ధములో విజయము లభించినందున వారు భయపడి ఇస్లాం స్వీకరించిరి.

మొత్తానికి నేను ముందుగా ప్రస్తావించినట్లు ఈ కథనాలు ఈ అనుచరునితో ప్రత్యక్షముగా ఎలాంటి అనుబంధమును కల్గి లేకున్నను , చారిత్రాత్మక విషయాలు తెలియుటకు వీటిని సందర్భానుకూలముగా ఇక్కడ ప్రస్తావించుచున్నాను. మరల ఈ అబ్దుల్లాహ్‌బిన్ ఉబై బిన్ సులూల్ నడవడికను గూర్చి ఎంతో వివరణాత్మకముగా హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) ఇట్లు పేర్కొనిరి.

ఉహద్ యుద్ధము సందర్భమున రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లిములను సమావేశపరచి ఖురైషీల దాడిని గూర్చి మనము మదీనాలో వుండి ఎదురించాలా లేక బయటికి వెళ్ళి ఎదర్కొనాలా అని వారితో సలహాలు అడిగిరి. అలా సలహా అడిగినప్పుడు ఆ సమయంలలో బదర్‌లో విజయం సాధించిన తరువాత ఇస్లాంను స్వీకరించినట్టి దాంభికుల నాయకుడు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ కూడ ఆ సలహాదారులలో పాల్గొనెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లాకు ఒక మొదటి అవకాశంను ఇచ్చిరి. సలహాల సేకరణ కంటే ముందే ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖురైష్‌ల దాడులను, రక్తపాత ధోరణులను గూర్చి వివరిస్తూ ఇట్లు తెలిపిరి. నేటి రాత్రి నేను స్వప్నములో ఒక గోవును చూచితిని. నా ఖడ్గపు కొణ విరిగినట్లు కూడ నేను చూచితిని. ఆ గోవు వధించబడు

చున్నట్లు కూడ నేను చూచితిని. ఒక గట్టి రక్షణ కవచములో నేను హస్తమును పెట్టినట్లు కూడ చూచితిని. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఒక గొర్రెపై నేను స్వారి చేస్తునట్లు చూచితిని. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్! సల్లల్లాహు అలైహి వసలం ఈ స్వప్నానికి మీరు ఏమని భావాన్ని తీసుకున్నారు అని వేడుకొనిరి. అప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు తెల్పిరి. గోవు వధించబడుట అనగా నా అనుచరులు కొందరు అమరులగుదురు. నా ఖడ్గ కొణ విరుగుటనగా నా బంధువులలో ఒకరు అమరులగుదురని తెలుస్తున్నది. లేదా నాకే స్వయముగా ఏదో గాయము తగులవచ్చును. రక్షణ కవచములో హస్తము పెట్టుటనగా ఈ దాడిని ఎదుర్కొనుటకు మనము మదీనాలో యుండుటయే మంచిది. గొర్రెపై స్వారి అగుటనగా అవిశ్వాసుల నాయకుడు ముస్లిముల ద్వారా ఇన్‌షాఅల్లాహ్ హతమగును.

అనంతరం వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇలాంటి పరిస్థితులలో మనం చేయాలి అని అనుచరులను సలహా అడిగిరి. అందుకు కొందరు అనుభవజ్ఞులైన అనుచరులు పరిస్థితులను అంచానా వేసి, మరల ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వప్నానికి ప్రభావితులై మదీననాలోనే వుండి దాడిని ఎదుర్కొనుట మంచిదని సలహా ఇచ్చిరి. దాంభికుల నాయకుడైన అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ కూడ ఈ సలహానే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఇచ్చిరి. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ అభిప్రాయమును ఇష్టపడిరి. మదీనాలో వుండి యుద్ధము చేయుటయే మంచిదనిపిస్తుందని కూడ అనిరి. కాని అధిక అనుచరులు ప్రత్యేకంగా బదర్ యుద్ధములో పాల్గొనని నవ యువకులు బయటికి వెళ్లి మైదానములో యుద్ధము చేయాలని చాలా పట్టుబట్టిరి. వారు తమ ప్రాణాలను అర్పించి ధార్మిక సేవ చేయుటకు ఉత్సాహమును చూపుతుండిరి. అందుకోసం తపన పడుచుండిరి. అందుకే వారు ఓర్పు పట్టలేక మదీనా నుండి బయటికి వెళ్ళి యుద్ధం చేయుదుము అని పదే పదే తమ అభిప్రాయమును వ్యక్త పర్చిరి. వారెంత ఉత్సాహముతో ఈ సలహా ఇచ్చినారనగా వారి ఉత్సాహమును చూచి ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి మాటను అంగీకరించిరి. ఆ తరువాత జుమా నమాజ్ తరువాత అల్లాహ్ మార్గములో పోరాడుటకు సిద్ధముగా ఉన్నవారు ఈ యుద్ధములో పాల్గొని పుణ్యమును పొందవచ్చునని హుజూర్ (స) ఒక సాధారణ ప్రకటన చేసిరి.

అనంతరం హుజూర్ (స) తమ ఇంట్లోకి వెళ్ళిపోయిరి. అక్కడ హ్రజత్ అబూబకర్ (రజి) మరియు హ్రజత్ ఉమర్ (రజి)ల సహాయంతో తల పాగ కట్టుకొని, ఆయుధములు ధరించి అల్లాహ్ నామముతో బయటికి వచ్చిరి. ఈ మధ్య హ్రజత్ సాద్ బిన్ మఆజ్, ఇతర పెద్ద అనుచరులు నవ యువకులకు న్చచెప్పడంతో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిప్రాయమును కాదని తమ అభిప్రాయమునకు పట్టుబట్టకూడదని వారికి తమ తప్పిదము తెలిసినది. కావున అందరు తమ చర్యల పట్ల పాశ్చత్తాప పడిరి.

ఆపై ఆ నవయువ అనుచరులు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయుధాలను, రక్షణ కవచాలను ధరించి బయటికి రావడంతో వారు ఇంకా సిగ్గుతో తల దించుకున్నారు. కావున వారందరు ముక్త కంఠముతో మేము మీ అభిప్రాయమును కాదని మా అభిప్రాయమునకు పట్టుబటి తప్పు చేశాము, కావున మీరు తోచిన విధంగా చేయండి, ఇన్షా అల్లాహ్ అందులోనే శుభములు కలుగును అని వేడుకొనిరి. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో ఉద్వేగంతో ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఏదో ఒక తీర్పు చెప్పనిదే ఆయుధములు ధరించిన తర్వాత విడవడం ఒక ప్రవక్తకు తగదు. ఇప్పుడు వీటిని తీసివేయడం సాధ్యం కాదు. అల్లాహ్ తాలా ఒక ఖచ్చితమైన తీర్మాణం చేయకముందే ధరించిన ఆయుధాలను విప్పడం మంచిది కాదు. కావున ఇప్పుడు అల్లాహ్ తఆలా నామముతో బయలు దేరండి. మీరు సహనము పాటించినచో అల్లాహ్ తఆలా మీకు సహకరించును.

ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లామీయ సైన్యం కొరకు మూడు జెండాలను ఏర్పాటు చేసిరి. ఔస్ తెగకు చెందిన జెండా ఉసైయ్యద్ బిన్ హుజైర్‌కు అప్పగించిరి. ఖజ్‌రజ్ తెగకు చెందిన జెండా ఎహ్‌బాబ్ బిన్ మున్జిర్ (రజి) కు అప్పగించిరి. ముహాజిర్లకు చెందిన జెండా హ్రజత్ అలీ (రజి)కు అప్పగించిరి. ఆ తరువాత హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమ్మే మక్తూమ్‌కు ఇమామత్ బాధ్యతలను అప్పగించి హుజూర్ (స) అనుచరుల వర్గీయులతో కలసి అసర్ నమాజ్ తరువాత యుద్ధానికి బయలు దేరినారు. ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలకు చెందిన నాయకులు సఅద్ బిన్ మఅజ్ (రజి) మరియు సఅద్ బిన్ ఉబాదహ్ (రజి) ఇరువురు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వాహనం ముందు నెమ్మదిగా పరుగెత్తేవారు. మిగిలిన అనుచరులు హుజూర్ (స) కుడి మరియు ఎడమలు, వెనుకాల నడుస్తున్నారు. ఉహద్ పర్వతము మదీనా నుండి ఉత్తర దిక్కున సుమారు 3 మైళ్ళ దూరంలో ఉంది. కావున అందులో సగ భాగానికి చేరుకొని, అనగా ఒకటిన్నర మైళ్ళ దూరం ప్రయాణించి, షైకైన్ అనే ప్రాంతానికి చేరుకొని అక్కడ బస చేశారు. ఈ ప్రాంతము కూడ మదీనాకు చాలా సమీపంలోనే గలదు. ఆ ప్రాంతములో ఇస్లామీయ సైన్యాన్ని పరిశీలించమని ఆదేశించిరి. జిహాద్‌లో పాల్గొనాలనే ఉత్సాహంతో వచ్చినటు వంటి కౌమర దశ యువకులను గుర్తించి అక్కడి నుండి తిరిగి మదీనాకు పంపిరి. ఈ క్రమంలోనే అబ్దుల్లాహ్ బిన్ ఉమర్, ఉసామ బిన్ జైద్, అబూ సయీద్ ఖుద్రి మొ॥వారు మదీనాకు పంపివేయ బడ్డారు. రాఫిఅ బిన్ ఖదీజ్ కూడ వారి వయస్సుకు చెందినవారే. కాని విల్లువిద్యలో ఆరితేరినందున, వారి ఈ ప్రత్యేకతను వారి తండ్రి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ప్రస్తావించి వారిని జిహాద్‌లో పాల్గొనుటకు అనుమతించ గలరని విన్నవించుకొనిరి. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం రాఫిఅ వైపు చూసినప్పుడు వారు ఉత్సాహభరితులుగా, ఎత్తుగా కనిపించుటకు సైనికుల వలే చాతిని భిగించి నిలబడి యుండిరి. తద్వారా వారి ప్రయత్నిం ఫలించినది. అలా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని కూడ యుద్ధంలో పాల్గొనుటకు అనుమతించిరి. అప్పుడు సమ్రా బిన్ జిందబ్ అను మరొక నవ యువ బాలుడు తన తండ్రి వద్దకు వెళ్ళి ఒకవేళ రాఫిఅ కు అనుమతి లభించినచో నాకు కూడ అనుమతి లభించవలెను. ఎందుకనగా నేను రాఫిఅ కన్న బలంగా ఉన్నాను. మల్ల యుద్ధంలో నేను రాఫిఅను ఓడించగలను అని వేడుకొనెను. వాస్తవానికి ఈ బాలుడు కూడ ఇంటికి పంపించబడిన వారిలో ఒకరు. తండ్రికి కుమారుడి స్వచ్ఛతపై ఆనందం కల్గింది. వారిని తీసుకొని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని తన కుమారుడి కోరికను విన్నవించుకొనిరి. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చిరునవ్వు చిందిస్తూ "అవునా! అలా అయినచో రాఫిఅ మరియు ఇతని మధ్యలో మల్ల యుద్ధ పోటిలు నిర్వహించి చూడాలి. వీరిలో ఎవరు బలవంతులో తెలుస్తుంది" అని అనిరి. పోటి నిర్వహించడం జరిగింది. నిజానికి కూడ సమ్రా కొద్ది సమయంలోనే రాఫిఅను పైకి ఎత్తి క్రింద పడవేసెను. ఓడించెను. ఈ ధైర్యంను చూసి సమ్రాను కూడ యుద్ధంలో పాల్గొనుటకు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి నిచ్చిరి. అలా ఆ నవ యువ బాలుడి మనస్సు కూడ ఆనందంతో నిండిపోయింది. అప్పటికే సాయంత్రం అయింది. కావున హ్రజత్ బిలాల్ (రజి) అజాన్ ఇచ్చిరి. అనుచరులు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్వర్యంలో నమాజ్ సల్పిరి. ఆ రాత్రి బస చేయుటకు కూడ ముసల్మానులు అక్కడే గుడారాలు వేసుకున్నారు. రాత్రివేళ కాపాల కొరకు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముహమ్మద్ బిన్ ముసల్మాను నియమించిరి. వారు 50 మంది అనుచరులతో రాత్రివేళంతయు ఇస్లామీయ సైన్యం చుట్టు ప్రక్కల కాపాల కాసినారు.

రెండవ రోజు 15 షవ్వాల్ హిజ్రి మూడవ సం॥ అనగా మార్చి 31, 624 క్రైస్తవ సంవత్సరము శనివారం. తెల్లారక ముందే ఇస్లామీ సైన్యము ముందుకు బయలు దేరిరి. మార్గ మధ్యలో నమాజ్ సల్పి ఉదయం వరకు ఉహద్ ప్రాంతమునకు చేరుకొనిరి. ఈ సందర్భమున దాంబికుల నాయకులు అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సలూల్ కుట్రకు పాల్పడి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నా మాట వినకుండా నవయువకులు చెప్పినందున బయటికి వచ్చారు, కనుక నేను వీరితో

కలిసి యుద్ధము చేయలేనని తన సన్నిహితులైన మూడు వందల మందిని తీసుకొని తిరిగి మదీనాకు వెళ్ళి పోయెను. ఇంత పెద్ద ద్రోహం సరికాదని చాలా మంది గొప్ప గొప్ప అనుచరులు అతనికి నచ్చజెప్పిరి. కాని అతడు మాత్రం వేటిని లెక్క చేయలేదు. పైగా చివరి వరకు ఇదేమైన యుద్ధమేనా?, ఒకవేళ ఇది యుద్ధేమే అయినచో నేను తప్పకుండా పాల్గొనేవాడిని. ఇది కేవలం తనను తాను నాశనం చేసుకోవడం తప్ప మరొకటి కాదు అని పలుకుతూనే బయటికి వచ్చాడు. కావున ఇప్పుడు ముస్లిముల సంఖ్య కేవలం ఏడు వందలు మాత్రమే మిగిలి యుండెను. అవిశ్వాసుల మూడు వేల సంఖ్యకు బదులుగా నాలుగవ వంతు మాత్రమే ముస్లిములుండిరి.

(సీతర్ ఖాతమున్నబీయ్యాన్ పుట 484-487)

అనంతరం యుద్ధము జరిగినది. ఈ సంఘటన గురించి ఇంకా కొన్ని విషయములున్నవి. కావున వచ్చే ఖుత్బాలో వివరిస్తాను.

ఇప్పుడు నేను జుమా తరువాత వీరి జనాజ నమాజ్ చదువించెదను. వీరు గౌ॥ ఖ్వాజా రషీదుద్దీన్ ఖమర్ తండ్రి కీ॥ శే॥ మౌలానా ఖమ్రుద్దీన్ గారి జనాజను గూర్చి వివరించెదను. వీరు 10 అక్టోబర్ తేదీన కొద్ది పాటి అనారోగ్యము తర్వాత 86 సం॥ల వయసులో మృతి చెందిరి. انا للہ وانا الیہ راجعون.

వీరు ఖాదియాన్‌లో 1933లో జన్మించారు. వీరు మౌల్వీ ఖమ్రుద్దీన్ గారి కుమారులు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (రజి) ఖుద్దాముల్ అహ్మదియ్య వ్యవస్థను స్థాపించిన తరువాత మొట్ట మొదటి అధ్యక్షునిగా మౌల్వీ ఖమ్రుద్దీన్ గారిని నియమించిరి. మౌల్వీ రషీదొద్దీన్‌గారు హజ్రత్ మియాం ఖైరొద్దీన్ సేకువాని రజియల్లాహు అనుగారి మనువడు. మన యు.కే అమీర్ గారి మామగారు కూడ. హజ్రత్ మియాం ఖైరొద్దీన్ సేకువాని (రజి) మరియు వారి ఇరువురు సోదరులను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అంజామే ఆథమ్‌లో ఈ విధముగా పేర్కొనిరి. నేను నా జమాఅత్ సభ్యుల స్వచ్ఛత, అభిమానంలను చూసి ఆశ్చర్యపోవుచున్నాను. వారిలో చాల తక్కువ ఆర్థిక స్థోమత గలవారు కూడ గలరు. వారిలో కాశ్మీర్‌కు చెందిన జమాలొద్దీన్, ఖైరొద్దీన్, ఇమామొద్దీన్ గలరు. వీరు ప్రస్తుతం మా గ్రామానికి సమీపంలోనే ఉంటున్నారు. ఈ ముగ్గురు సోదరులు కూడ ప్రతిరోజు కేవలం మూడు లేదా నాలుగు అణాలు కూలి పనులు చేసి సంపాది స్తుంటారు. అయినా కూడ క్రమం తప్పకుండా చందాలు చెల్లిస్తుంటారు. (అంజామే ఆథమ్, రూహాని ఖజాయిన్ సంపుటి 11, పుట 313)

మరొక సందర్భములో హుజూర్ (అ) చందాను గూర్చి ప్రోత్సహించగా, ఈ ముగ్గురు సోదరులు చందా చెల్లించిరి. వారిని గూర్చి మరల ప్రస్తావించుతూ హుజూర్ (అ) ఇట్లు తెల్పిరి. వీరి చందా విధానంను చూసినచో ఆశ్చర్యము, అసూయ రెండు కలుగును. వారు ప్రాపంచిక జీవితం కొరకు చాలా తక్కువగా ఖర్చు చేసుకుంటారు. ఒక విధముగా హజ్రత్ అబూ బకర్ (రజి) వలే వీరు కూడ తమ ఇళ్ళలో ఉన్నందతయు అర్పించిరి. బైఅత్ నిబంధనలో ఉన్నట్లుగా ధార్మికతకు ప్రపంచంపై ప్రాధాన్యతనిచ్చిరి. (ముజ్మూఅ ఇస్తిహారాత్, సంపుటి 3, పుట 167)

మొత్తానికి ఖ్వాజా గారు వారి వంశానికి చెందిన వారే. క్రీ.శే॥ వారు పాకిస్తాన్ ప్రస్తానం చేసిన తరువాత కొంత కాలం పాకిస్తాన్ ఏయిర్ ఫోర్స్‌లో విధులు నిర్వహించారు. 1958లో వీరు యు.కేకు వచ్చారు. ఇక్కడ కూడ 33 సంవత్సరాల వరకు బ్రిటీస్ ఏయిర్ వేస్‌లో విధులు నిర్వహించారు. వీరికి జమాఅత్‌కు సేవ చేయాలనే కుతూహలం ఉన్నందున వారు ఉధ్యోగ సమయంను రాత్రివేళలో నిర్వహిస్తూ పగలు సాధ్యమైనంత వరకు జమాఅత్ సేవలో నిమగ్నమయ్యేవారు. సుమారు వారు తమ జీవిత మంతయు జమాఅత్‌కు సేవలందించారు. జమాఅత్‌లో అనేక పదవులను అధిరోహించారు. యు.కే మొదటి ఖుద్దాముల్ అహ్మదియ్య అధ్యక్షులుగా 7 సంవత్సరాల వరకు సేవలందించు భాగ్యమును దక్కించుకున్నారు. అప్పట్లో ఇతర దేశాలలో ఉన్న ఖుద్ధాముల్ అహ్మదియ్య కూడ కేంద్రీయ ఖుద్దాముల్ అహ్మదియ్యతో అనుసంధానమై ఉండేది. ఆ విధముగా వీరు యు.కే లో మొదటి ఖాయిద్ గా సేవలందించారు. వాటితో పాటు వీరు నేష్నల్ జనరల్ సెక్రటరిగా, సెక్రటరి మాల్, సెక్రటరి రిస్తా నాతా, సెక్రటరి ఉమూరే ఆమా, జల్సా ప్రాంగణపు ఉప అధికారిగా సేవలందించు భాగ్యమును పొందారు.

ఖ్వాజా గారు అనేక సుగుణాలను కల్గి యున్నారు. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానంను కల్గి ఉండేవారు. ధార్మిక వేత్తలను, మురబ్బీలను, జమాఅత్ పదవి దారులను చాలా గౌరవించేవారు. చాలా పుణ్యాత్ముడు. తహాజ్జుద్ నమాజ్ సల్పువారు. క్రమం తప్పకుండా సామూహికముగా నమాజ్‌లు సల్పేవారు, క్రమం తప్పకుండా చందాలను, ధాన ధర్మాలను చెల్లించేవారు. అందరితో కలసిమెలసి ఉండేవారు. పేదల పట్ల ఉదారత భావంను కల్గి ఉండేవారు, పిల్లలతో చాలా ప్రేమగా వ్యవహరించేవారు. చిన్నవారిని, పెద్దవారిని గౌరవించే స్వభావం గలవారు, దుఆలు చేయువారు, వీరు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ వ్యవస్థలో భాగస్వాములు. వారి జ్ఞానపకార్థముగా భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తేలు, ఒక సోదరి, ముగ్గురు సోదరులు గలరు.

వారి కుమార్తే కుమారుడు ఖాసిద్ మోఅయ్యిన్ గారు మురబ్బి సిల్‌సిలాగా జమాఅత్‌కు సేవలందిస్తున్నారు. ప్రస్తుతం వీరు ఎం.టి.ఏలో మరియు అల్ హఖమ్‌లో సేవలందిస్తున్నారు. ఖాసిద్ మోఅయిన్ గారు ఇలా వ్రాసిరి. మేము శనివారం, ఆదివారం మా తాతాగారి ఇంట్లో ఉండేవారము. ప్రతి శనివారం వారిని చాలా దగ్గరిగా పరిక్షించే అవకాశం లభించేది. నేను బాల్యంలో అధికముగా వారి గదిలోనే పడుకునేవాడిని. వారు పడుకునే ముందు ఎంతో శ్రద్ధగా, శాంతముగా, అందముగా నవాఫిల్ చదివి ఆ తరువాత పడుకునేవారు. క్రమం తప్పకుండా వారు ఉదయం తహాజ్జుద్ కొరకు మేల్కొనేవారు. మమ్ములను ఫజర్ నమాజ్ కొరకు మేల్కొపేవారు. మరల వారిట్లు వ్రాసిరి. ఎల్లప్పుడు మృదు హీదయాన్ని కల్గి ఉండేవారు. దేవదూత స్వభావం గలవారు. ఎనాడు కూడ వారు మమ్ములను గద్దించలేదు. ఒక్కసారి గద్దించినట్లు నాకు గుర్తున్నది. అందుకు కారణం, నేను బాల్యంలో నా అమాయకత్వం వలన నాలుగో ఖలీఫా సమయంలో తరువాత ఎవరు ఖలీఫా అవుతారు అని ప్రశ్నించాను. అందుకు మా తాతా గారు నన్ను చాలా గద్దించారు. ఇలాంటి విషయాలను గూర్చి మాట్లాడుకోకూడదని నచ్చజెప్పేవారు. బాల్యంలో జరిగిన ఈ ఘటన వలన నాకు ఖిలాఫత్ పట్ల చాలా అభిమానం పెరిగింది.

మొత్తానికి గౌ॥ రషీదొద్దిన్ గారికి ఖిలాఫత్ పట్ల చాలా గౌరవం అభిమానం ఉండేది. క్రమం తప్పకుండా నాకు ఉత్తరాలు వ్రాసేవారు. చివరి అనారోగ్య స్థితిలో కూడ నా వద్దకు వచ్చారు. నేను పర్యటణకు వెళుటకు ముందే నన్ను కలుసుకొనుటకు నా వద్దకు వచ్చిరి. వారికి క్యాన్సర్ ఉన్నదని తేలింది. చాలా బాధకరమైన వైద్యం చేయడం జరిగింది. చాలా భయంకరమైన జబ్బు అయినప్పటికి ఎంతో సహనంతో, ఓర్పుతో అనుభవించారు. ఎంతో ధౌర్యంగా అన్ని విషయాలను తెలియజేశారు. అల్లాహ్ తాలా వారి పట్ల కరుణా, క్షమా గుణాన్ని కురిపించుగాకా!, తమ ప్రీతిపాత్రుల స్థానంలో చోటు కల్పించుగాకా!, వారి సంతానానికి కూడ వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును అందించుగాకా!.

## ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

దుఆ ఆశించువారు
**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

(2వ పేజి తరువాత) అనగా వారు ధర్మము కొరకు జీవితము అర్పితము చేసి ఉండాలి. అంతేకాకుండా ఇతరులు నికాహ్ చదువించ దలుచుకున్నచో వారు సమీప బంధువుల నికాహ్ సందర్భములో లేదా ధార్మిక సేవకుల నికాహ్ సందర్భములో దరఖాస్తు చేసుకున్నచో చదువించుదును అని ఎన్నోసార్లు తెలిపాను. ఆ విధముగా ఈ రోజు నేను అబ్బాస్ అహ్మద్ ఖాన్ గారి నికాహ్ ప్రకటన చేయాలను కుంటున్నాను. అతడు నా చెల్లెలు మరియు మియా అబ్దుల్లాహ్ ఖాన్ గారి అబ్బాయి మరియు అమ్మాయి మియా షరీఫ్ అహ్మద్ గారి కూతురు అనగా అబ్బాయి, నా చెల్లెలు కుమారుడు మరియు అమ్మాయి నా తమ్ముని కుమార్తె. మళ్ళీ వారు హిత బోధనలు చేసిరి. మరియు జీవిత అర్పితము ప్రస్తావన చేసిరి. మరల వారి వంశపు అబ్బాయిలలో అందరికంటే ఎక్కువగా అర్పితము చేసినవారి నామములు ప్రస్తావిస్తూ హ్రజత్ మిర్జా నాసిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహ్ సాలిస్ (రహ్మ) గారి నామమును ప్రకటిస్తు, ఇతరులకు కూడా శ్రద్ధ కలిగించారు. మళ్ళీ తమరు ప్రసంగిస్తు హ్రజత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ గారు ఈరోజు కంటే 60, 70 సంవత్సరముల ముందు ఈ దైవవాణి **"తేరి నసలన్ బయీాదా"** అనగా మేము అల్లాహ్‌తాలా దయవలన ఈ చిహ్నమును దిన దినము చిహ్నముయొక్క ప్రాముఖ్యత మరియు వైభవము పెరుగుతూ పూర్తి చెందడమును చూస్తున్నాము అని ప్రస్తావించెను. కొన్ని చిహ్నములు, అవి ప్రచురించినప్పుడు చాలా పెద్దవిగా ఉండును. మరియు వాటి వైభవము చాలా ఎక్కువగా ఉండును. కాని కాలము గడిచే కొలది ఆ చిహ్నము యొక్క వైభవములో క్రమ, క్రమముగా సన్నగిల్లును. కాని కొన్ని చిహ్నములు ప్రారంభములో చిన్నదిగా ఉండును. కాని కాలముతోపాటు అవి వైభవోపేతంగా మారుతూ ఉండును. కాలం గడిచే కొలది వాటి వైభవము రెంటింపగును. ఆ విధముగా హ్రజత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ కు **"తేరి నసలన్ బయీాదా"**.అను దైవవాణి కలిగినప్పుడు, హ్రజత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ గారికి కేవలం ఇద్దరు కుమారులే ఉండిరి. ఆ తరువాత అల్లాహతాలా దయ వలన వారికి మరల కుమారులు, కుమార్తెలు కలిగెను. ఆ విధముగా అల్లాహ్‌తాలా వారిని వ్యాపింపజేసెను. మరియు ఇప్పుడు వారి కుమారులు మరియు కుమార్తెల సంతానములు దైవవాణి ప్రకారము వివాహములు చేసుకుంటున్నారు. మరియు**"తేరి నసలన్ బయీాదా"**యొక్క క్రొత్త క్రొత్త నిదర్శనములు అందజేస్తున్నారు. మరల తమరు ఇట్లు ప్రసంగించిరి. ప్రపంచములో ఏవరికైన సంతానం కల్గుచుండునని ఒక విమర్శకుడు, ఇదేమి చిహ్నము?అని ప్రపంచములో ఎంతోమంది సంతానములు కొనసాగుచున్నయని అంటూ ఉంటారు. కానీ ప్రశ్న ఏమనగా ఎంతమంది తరములు వారి వైపు అనుసంధానముగా ఉండును. మరియు అనుసంధానములో గర్వించుదురు. చాలామంది సంతానానికి ఒకవేళ మీ ముత్తాత పేరు ఏమటి అని అడిగినచో వారికి తెలియదందురు. కాని **"తేరి నసలన్ బయీాదా"**దైవవాణి, హ్రజత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ గారి సంతానం వారివైపు అనుసంధానముగా ఉంటుందని మరియు ప్రజలు వ్రేలు ఎత్తి చూపుతూ ఇది హ్రజత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ గారి సంతానమని వారి భవిష్యవాణీల ప్రకారము వారి నిజాయితీకి చిహ్నం అని అంటారు అని తెలుపుతుంది. కావున **"తేరి నసలన్ బయీాదా"**లో కేవలం వారి సంతానం అధికముగా ఉండును అనేది కాకుండా హ్రజత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ గొప్పతనము, వైభము కూడా ఈ భవిష్యవాణిలో కలదు. అది ఏమనగా వారి సంతానం వారి వైపు అనుసందానముగా లేకుండా ఒక్క నిమిషము పాటుకూడా సహించలేనంతగా వారి స్థాయి మరియు వైభవము ఉన్నతముగా ఉండును. కావున ఈ భవిష్యవాణీలో హ్రజత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ గారి సంతానము అధికముగా ఉండును. అనే ప్రస్తావనే కాకుండా రోజు రోజుకు వృద్ధి చెందును అనే ప్రస్తావన కూడా కలదు. మరియు ఎంత ఉన్నతస్థాయి వరకు చేరినను మరియు వారికి రాజ్యాధికారము లభించినను, వారు తమకు తాము హ్రజత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ వైపు అనుసంధానముగా ఉండుటలోనే గర్వపడుదురు. కావున **"తేరి నసలన్ బయీాదా"**యొక్క అర్ధము ఏమనగా హ్రజత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ కు అల్లాహ్‌తాలా, నీ సంతానము నిన్ను ఎప్పుడూ తన కళ్ళతో దూరంచేసుకోదు మరియు నీ సంతానము ఎప్పుడూ తన తాత గారిని మరచిపోవుటకు ప్రయత్నించదు అని భరోసనిచ్చాడు. హ్రజత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ ఈ దైవవాణిని "దుఖ:ము ఒకరోజు, వివాహము నాలుగు రోజులు" అని విషదీకరించిరి. దీని భావము ఏమనగా దైవ ఆచారము ప్రకారము వారి సంతానంలో కొందరు మరణించెదరు, కాని వారి సంతానం తరగకుండా రోజ రోజుకు పెరుగుతూ ఉంటుంది. ఒకవేళ ఒకరు మరణించినచో నలుగురు జన్మించుదురు. కావున ఒకరు మరణించినచోట ఇంకా నలుగురు జన్మించినచో ఆ వంశము పెరుగుతూ ఉంటుందనేది అనివార్య విషయము.

కావున హ్రజత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ గారి సంతానము, హ్రజత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ గారి వైభవముకు మరియు వారి ఔన్నత్యముకు ఎల్లప్పుడు చిహ్నముగా ఉండును. మరియు ఎల్లప్పుడు తమకు, తాము వారి వైపు అనుసంధానించటములో గర్వపడుదురు. అలా వారు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వైపు అనుసంధానముగా ఉండటములో గర్వపడినప్పుడు, ఇతర పధాలలో దాని అర్ధము ఏమనగా ఆ సంతానము, తమ తాత గారి గౌరవమును మరియు వైభవమును అంగీకరించును. మరియు ఆ అంగీకార వైభవమును ప్రపంచం సమర్ధించును. (సేకరణ: మహ్మూద్ ప్రసంగముల, సంపుటి. 3, పేజి. 605-608)

నేను ఈ ప్రస్తావనను వివరముగా ఎందుకు తెల్పినానగా ఈ విషయము హ్రజత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ వంశీయులపై చాలా బాధ్యతను వేయుచున్నది. కావున ప్రతి ఒక్కరు తమ బాధ్యతను గుర్తుంచు కోవలెయును. అదే విధముగా హ్రజత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ గారి ఈ ఉపదేశమును "మావైపు అనుసంధానముగా ఉంటూ మమ్మ అపవాదముకు గురిచేయకుము" ను ఎల్లప్పుడు గుర్తుంచుకొనుము.

(మల్ఫూజాత్ సంపుటి. 7, పేజి. 188)

కావున కేవలం సంతానముగా ఉండటమే గర్వము కాదు. వారి బోధనలను ఆచరిస్తు మరియు వారితో అనుసంధానమై వారి గౌరవ, మర్యాదలను ఉన్నత స్థాయిలో స్థిరముగా ఉంచుట కూడా అందరి బాధ్యత. అల్లాహ్‌తాలా ఈ వంశమునకునీ బాధ్యతను నెరవేర్చు

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 21 NOV 2019 Issue No. 47

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

అవకాశమివ్వుగాక!. మరియు మనందరికి కూడా ఆ బాధ్యతను నెరవేర్చు అవకాశమివ్వుగాక!. (ఆమీన్)

హిందూస్తాన్ విభజన జరిగి పాకిస్తాన్ ఏర్పడినప్పుడు, హజ్రత్ అమ్మాజాన్ మరియు వంశియులలో మరి కొందరు స్త్రీలు ప్రయాణించే బస్సులోనే ప్రయాణించే భాగ్యము కూడ వీరికి లభించింది. మరియు లాహోర్ చేరిన ప్రారంభపు రోజుల్లో రతన్‌బాగ్‌లో వారు బస చేసిరి. అక్కడ హజ్రత్ ముస్లెహ్ మఊద్ (రజి) గారి బస కూడ ఉండెను. ఆ తరువాత కూడా వీరు లాహోర్‌లోనే ఉండిరి. వీరి ప్రధాన లక్షణము పేదవారి పోషన మరియు అతిథ్యము చేయుట, వీరు మొహమాటము లేని స్వభావము కలవారు. వారి గృహం ఎల్లప్పుడు చాలామంది అతిథులతో నిండి ఉండేది. ఏ అతిథి వచ్చినా, వారు సమీప బంధువు అయిన, మిత్రుడు అయినా, పరులు అయినా, బీదవారు అయినా చాలా ఉత్తమమైన రీతిలో అతిథ్యం చేస్తూ ఉండేవారు. వారి మంచి లక్షణాలలో ఇది ఒకటి. అంతేగాక వీరు చాలా గౌరవ మర్యాదలతో వ్యవహరించేవారు. అదేవిధముగా వారి వీధి చాలా విశాలముగా ఉండేది. కుటుంభీకులే కాకుండా ఇతర ప్రజలతో మరియు జమాఅత్ సభ్యులతో చాలా విస్తృత సంబంధాలు ఉండేవి. ఎవరెవరితో వారికి అనుబంధం కలిగినచో వారికి అభిమానిగా మారిపోయేవారు. అదేవిధముగా వీరికి మాలేర్ కోట్లాలో అహ్మదీయేతర బంధువులు కూడ ఉండేవారు. వారితో కూడా వీరు ఎల్లప్పుడు సన్నిహితముగా ఉండేవారు, బాధ్యతలను నిర్వర్తించేవారు. కొందరు తాత్కాలిక అతిథులు కూడ వచ్చేవారు. మరియు రోజువారీ అతిథులు, కుటుంబ సభ్యులే కాకుండ లాహోర్ కళాశాలలో చదివే యువతి, యువకులు అతిథులుగా వస్తూండేవారు. వారి ఇంటిలో చాలామంది ఉండుటను నేను కూడ చూసాను. అందరికి క్రమముగా సహృదయముతో అతిథ్యం చేసేవారు. కేవలం ప్రత్యేక సమయములోనే కాకుండ ఎప్పుడు వెళ్ళినా వెంటనే ఆతిథ్యం కొరకు సిద్ధమయ్యేవారు. అదేవిధముగా హజ్రత్ ముస్లెహ్ మఊద్ (రజి) గారి జీవితపు ఎన్నో చారిత్రక సంఘటనలు వీరికి తెలుసు. వాటిని వీరు తమరి బంధువులకు వినిపిస్తూ ఉండేవారు. ఈ విధముగా అవి భద్రముగా ఉన్నవి. అల్లాహ్‌తాలా వీరికి వికాసమును ప్రసాదించాడు. దానిని వీరు ఎల్లప్పుడు బీదవారి సేవలో, బీదవారి కొరకు ఉపయోగించే వారు. చాలామంది పిల్లల విద్యా ఖర్చులు భరించినారు. వివాహములలో చాలా స్పష్టమైన మనస్సుతో బహుమానంలను ఇస్తూ ఉండేవారు. అదేవిధముగా తన భర్త మియా అబ్బాస్ అహ్మద్ ఖాన్ గారు మరణించిన తరువాత విద్యాశాఖ వారి మాధ్యమికము ద్వారా వారి నామముతో ఒక శాశ్వత ఉపకారవేతనము వీరు జారీ చేశారు. వీరు పడిపోవడము వలన కాలుకి పగులు వచ్చింది. దానివలన రెండు మూడు శస్త్ర చికిత్సలు కూడా జరిగినవి. కొంత కాలము నుండి చాలా ఇబ్బందిగా ఉన్న కూడ ఎంతో సహనము మరియు ధైర్యముతో భరించిరి. తుదకు 31 ఆగస్టు మరియు 1 సెప్టెంబర్ మధ్య రాత్రి హృద స్పందన నిలిచినందున తన నిజమైన సృష్టికర్త సన్నిదికి చేరుకొనిరి. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజిఊన్.

ఉన్నత ప్రమాణాలలో చందా చెల్లించేవారు. తమ ఆస్తి వాటా, ఆధాయ వాటా, వసియ్యత్ వాటా మొదలగునవి అన్ని తన జీవితములో చెల్లించారు. 1958 నుండి 1994 వరకు జిల్లా లాహోర్‌లో లజ్న శాఖకు పలు స్థాయిలలో కార్య నిర్వాహకురాలిగా, కార్యదర్శిగా సేవలు అందించిరి. ఒక కాలములో లాహోర్ లజ్న శాఖకు జనరల్ సెక్రెటరీగా కూడా ఉన్నారు. నేను చెప్పిన విధముగా వారు బీదవారితో చాలా సానుభూతితో ఉండేవారు. వారిని జాగ్రత్తగా చూచుకునేవారు. మరియు తమవారు అయినా పరాయి వారు అయినా ప్రతి సంతోషము, దు:ఖము లో తమ అని భావించుకొని పాల్గొన్నట్లుగా నేను వారిని తప్ప మరెవరిని చూడలేదు. మళ్ళీ ఒకవేళ ఎవరైనా వీరికి నచ్చే విధముగా మాట్లాడినా లేదా వారికి ఎవరైనా, ఏదైనా రీతిలో సహాయము చేసినచో వారికి బహుమానము ఇస్తుండేవారు. మునీర్ హాఫిజాబాదీ గారు ఖాదియాన్‌కు చెందినవారు. వారు ఇలా వ్రాస్తున్నారు. 1989 జూబ్లీ జల్సాలో వీరు ఖాదియాన్ వచ్చినప్పుడు మునీర్ హాఫిజాబాది గారికి కొంత సేవ చేయు అవకాశం లభించినది. అయితే అతడికి కూడా హజ్రత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ గారి తలపాగా వస్త్రమును కానుకగా ఇచ్చిరి. అదేవిధముగా ఈసారి ప్రజలు, జమాఅత్ సభ్యులు, అంతర్జాతీయ బైత్ సమయమున నేను వేరు వేరు రంగులు కలిగిన కోటు ధరించటము చూసి ఉండవచ్చు. ఇది పచ్చరంగు కాదు. కొంచెం వేరే రంగు కలదు. ఈ కోటును కూడా వారు నాకు పంపించారు. హజ్రత్ మసీహ్ మఊద్ అలైహిస్సలామ్ గారి కోటు హజ్రత్ మిర్జా షరీఫ్ అహ్మద్ గారి వద్ద ఉండెను. ఆ కోటు వీరి వాటాలో వచ్చినది. అయితే వారు, ఇది నేను నీకు ఇస్తున్నాను అని నాకు పంపించిరి. మరియు ఖిలాఫత్‌తో ప్రగాఢమైన సంబంధము ఉండెను. మరియు చాలా గౌరవ మర్యాదలు ఉండెను. ఎల్లప్పుడు నాకు ఫోన్ చేస్తూ ఉండేవారు. మాట్లాడాలనే తన కోరికను వెల్లడించేవారు. మరియు అల్లాహ్‌తాలా నా సంతానముకు కూడా సత్కార్యములు చేసే అవకాశము ఇవ్వాలని మరియు పరస్పరము ఏకముగా ఉండవలెనని ఎల్లప్పుడు ఆమెకు చింత ఉండేది. అల్లాహ్ వారి సంతాన ముకు ఎల్లప్పుడు వారి సత్కార్యములను కొనసాగిస్తూ పరస్పరము కలిసి ఉండే విధముగా చేయుగాక!. అల్లాహ్‌తాలా వీరి స్థానములను ఉన్నతము చేయుగాక!. మరియు క్షమాపణతో వ్యవహరించుగాక! నేను తెల్పిన విధముగా నమాజ్ తరువాత పరోక్ష జనాజ చదువించెదను. ×××××××

" ఓ అవివేకులారా! అంధులారా! నా కన్న పూర్వం ఏ సజ్జనుడు నష్టపోయాడని నేను నష్టపోవుదును. ఏ సత్యవంతున్ని అల్లాహ్ తాలా అవమానించి నాశనం చేశాడని నన్ను నాశనం చేయును. నిశ్చయముగా గుర్తుంచుకొనుడు, శ్రద్దతో ఆలకించుడు, నా ఆత్మ నాశనమయ్యే ఆత్మ కాదు. నా భాగ్యములో అపజయమనేదే లిఖించబడలేదు. నాకు ఎంతో స్వచ్ఛతను, ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది, వాటి ముందు పర్వతాలు కూడ వృధాయే. నేను ఏ సమస్యను లెక్కచేయను. నేను ఒంటరిగానే ఉన్నాను, ఒంటరిగా ఉన్నందుకు నాకు ఎవరిపై కోపం లేదు. దేవుడు నన్ను వదిలి వేయునా? ఎన్నడు వదిలి వేయడు. అతడు నాకు నష్టాన్ని కల్గించునా? ఎన్నడు కల్గించడు. శత్రువులు అవమానించ బడుదురు. అసూయ పరులు సిగ్గుతో తలలు దించుకొందరు. దేవుడు తన దాసునికి అన్ని రంగాలలో విజయాన్ని చేకూర్చును. నేను అతనితో, అతడు నాతో ఉన్నాడు. మా బంధాన్ని ఏదియు తెంపలేదు. "

(అన్వారుల్ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 9, పుట 23)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz